RGED. NO. A. 40 ఏడి ప్రతి 0-3-0 శుక్రవారం 19-9-58

ప్రజాశక్తి

సంపుటి 30 ‡ మేనేజింగు ఎడిటరు : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ‡ సంచిక 38

రైతుసమస్యలపట్లముఖ్యమంత్రివైఖరిలో మార్పు

ఒకప్పుడు కాంగ్రెస్ క్రమశిక్షణకు భంగకరమని తాము భావించిన పాటలనే నేడు సంజీవరెడ్డిగారు పల్లిస్తున్నారు!

శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డిగారివంటి రైతు పక్షంగా వ్యాదయపూర్వకంగా పోరాడే మంత్రి ఒకరు లభ్యంకావడం ఆంధ్రి రైతాంగ అదృష్టమని చెప్పవలసివుంటుంది.

కాను మంత్రియై, కేవలం తన పదవిని కాపాడుకోవాయే మనస్తత్వంగల నేటి రోజుల్లో, ఒక నిర్దిష్ట ఆశయం కొరకు నిలబడి, ఆందోళనజేయడం అపూర్వమైన విషయం. వర్గాలు, ముఠాలు ఎన్నివున్నా, యీ విషయంలో శ్రీ తిమ్మారెడ్డిగారిని అభినందించని వారుండరు.

తిమ్మారెడ్డిగారు రైతు సమస్యల విషయంలో తన దృక్పథాన్ని వివరించడమేగాదు; తన వాదానికి ముఖ్యులైనవారి సానుభూతిని, ఐక్యాన్ని సంపాదించడంలో కృతకృత్యులు కావడం గమనించదగిన విశేషం.

★

సంజీవరెడ్డిగారు ఈసముఖ్యమంత్రిగా వుండి వప్పటికీ, యిప్పటికీ ఏమాత్రం పోలికలేదు.

ఆంధ్రభావతరంగాలు

మా రాజకీయ పరిశీలకుడు

లకు మహోపకారమే జరుగవచ్చు.

★

గతవారంలో హైదరాబాదులో శ్రీ తిమ్మారెడ్డిగారి కృషితో జరిగిన రైతు మహాసభలో, శ్రీ తిమ్మారెడ్డి, శ్రీ సంజీవరెడ్డి, కేంద్రమంత్రి శ్రీ పంజాబురావు దేశ్‌ముఖ్ గారలు రైతువాదనకు ఎనలేనిబలాన్నిచ్చారు.

ఈ మహాసభలో ఈ ముగ్గురు మంత్రులు రైతులను కలవర పరుస్తున్న భూసంస్కరణాదిసమస్యలపై ప్రత్యక్షఅనుభవంతోకూడిన అభిప్రాయాలను వెలిబుచ్చి, రైతేతరవర్గాలు, ముఖ్యంగా వ్యవసాయంలో సంస్కరణలకు ఆతురతపడుతున్న వర్గాలు, యదార్థ పరిస్థితులను అవగాహన చేసుకొనుటకు, ఆలోచించు

వ్యవసాయమంత్రి శ్రీ పంజాబురావ్ దేశ్‌ముఖ్ రైతులకు ఆకర్షణీయమైన ధరలుండాలన్నారు. భూసంస్కరణలనుగూర్చి మాట్లాడుతూ భూసంస్కరణంవల్ల వుత్పత్తి పెరగదని, పైగా పడిపోగలదని స్పష్టపరచారు. వ్యవసాయవృత్తి చాల క్రమతో కూడిందని, యితర రంగాలలోని ఆదాయం అందులో లేదని వారన్నారు. భూసంస్కరణలకంటే అధికోత్పత్తే ముఖ్యమన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు మాట్లాడుతూ, రైతుకు నిర్ణయిస్తున్న రూ 5400ల పరిమితి, యితరుల ఆదాయంతో పోల్చిచూపుదు చాల స్వల్పమన్నారు. రైతు ఎంతో కాలంగా విస్మరింపబడుతున్నాడని, రవాణాలు కాసాలద్వారా ఫ్యాక్టరీ కార్మికులు పొందుతున్న సౌకర్యాలుమాచినపుడు చిన్న రైతుల స్థితి దుర్భరంగా వుంటున్నదని, రైతుల పంటలకు, పశువులకు ఉచిత సౌకర్యాలు కల్పించాలని, చిన్న రైతులకు పరిహారం, జీవనభృతి,

అందరూ శ్రీవైష్ణవులే!

గుంటూరులో ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి గారిని మండల జిల్లాకాంగ్రెసుసభ్యులు ఘనంగా సత్కరించారు! ఈసమావేశంలో పాల్గొని పోయే సమయంలో రంగారెడ్డిగారు తన జోబీ చూచుకోగా రూ. 1800 లు వున్న పర్సు మాయమైవుండినదట. అందరూ శ్రీవైష్ణవులే– ఎవరినడుగుతారు?దొంగలు తొడుబోతుల్నిగూడా యిముడ్చుకోగల కాంగ్రెస్ సంస్థ విశాల స్వభావానికి మురిసిపోవడం తప్ప, చేయగలిగిందేమున్నది?

వియ్యానికి స్వీకృతి ఆవశ్యకం కల్పించవలసిందిగా ఈ మహాసభలో తీర్మానించబడింది.

★

రైతువాదపకు ఎనలేనిబలాన్నికూర్చుటలో శ్రీతిమ్మారెడ్డికృషి

ఆసాదు ధాన్యంధరల విషయంలోగాని, భూసంస్కరణలకు సంబంధించిగాని, సహకారవ్యవసాయాది సమస్యలలోగాని రైతు దృక్పథాన్ని వివరించిన రంగాగారిపోటి వాయకులను విమర్శించిన సంజీవరెడ్డిగారు, వారిపై క్రమశిక్షణచర్య తీసుకోమని అఖిల భారత కాంగ్రెస్ సంఘానికి సిఫారసుచేసిన సంజీవరెడ్డిగారు, యీసాడు మునుపు రంగాగారు చెప్పిన మాటలనే, వెలిబుచ్చిన అభిప్రాయాలనే వల్లిస్తున్నారంటే వారిలోని యీ మార్పుకు ఆశ్చర్యపడక తప్పదు.

రాష్ట్రంలోని రాజకీయాలు ఆసాదు సంజీవరెడ్డిగారు ఆ ధోరణి ననుసరించుటకు కారణమైనవి. కాని కాలం గడిచివకొద్దీ ఆ వాదంలోని న్యాయము వారికి వచ్చిందో; లేక ఆంతరంగికంగా రైతుపట్లఅభిమానముండి, నుకూ ఆవశ్యకవాద రాజకీయాలవల్ల దానిని ఆణచుకొనివుండి, యీసాడు బహిరంగా ఆ అభిమానం వారినుండి వెల్లడికిందో లేక రైతులలో తనపట్ల, తన ప్రభుత్వంపట్ల పెరుగుతున్న వ్యతిరేకతను గుర్తించాలోమోగాని, రైతు సమస్యల విషయంలో యీసాడు ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారి వైఖరి ప్రశంసనీయంగా వున్నది. మాటలలో కనబరచిన అభిమానం, కార్యరూపంలోకూడగలిగితే, రైతు

టకు అవకాశం కల్పించారు.

ఇందులో శ్రీ తిమ్మారెడ్డిగారు రైతు కష్టనిష్టూరాలను, వ్యవసాయంలోని సాధక బాధకాలను, చక్కగా ప్రతిబింబింపజేశారు. జాతి అవసరాలకు తగినంతగా రైతు వుత్పత్తిని పెంచాలంటే, అతని ధాన్యానికి మంచిధరలు ముట్టజెప్పాలని తిమ్మారెడ్డిగారు కోరారు. ఈ ధరలలో కేవలం వుత్పత్తి ఖర్చులనే గాకుండా, రైతు కుటుంబంచేస్తున్న శ్రమకు తగిన వేతనం చేరి వుండాలని; వ్యవసాయం

ప్రావిడెంటుఫండువంటి సౌకర్యాలను కలుగ జేయాలని సంజీవరెడ్డిగారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. వ్యవసాయరంగంలో పాటు యితర రంగాలలోని ఆదాయాలకు కూడ పరిమితి నిర్ణయించాలని, అలా కాపస్వయం జనాభాలో అధిక సంఖ్యాకులైన రైతులలో తమకు అన్యాయం జరుగుతున్నదనే భావం కలిగి, అది ప్రమాదకర పరిణామాలకు దారితీస్తుందని హెచ్చరించారు.

ఆహార మండలాలను రద్దుచేసి, అంధ్రి

మొత్తానికి ఈ మహాసభవల్ల రైతువాదానికి ఎంతో బలమేర్పడింది. ధాన్యంధరలు, భూసంస్కరణలు మున్నగు విషయాలలో అంధ్రి రైతాంగ అభిప్రాయాలు కేంద్రి వాయకులు గుర్తించే అవకాశం కలిగింది. భూసంస్కరణలకు సంబంధించినూడా త్వరపడి రైతు వ్యతిరేక నిర్ణయాలు జరుగకుండా ఈ మహాసభ వాతావరణాన్ని పుష్టించింది. దశాబ్దాలుగా రంగాగారు, వారురైతు సంఘాలు చేస్తున్నవాదన, ఆందోళన సమం

—కూరప 12వ పేజీలో

రాయవరపు శంకరయ్య & బ్రదర్స్
EXPERTS IN SILKS
బ్రాడీపేట PHONE 136 గుంటూరు.
RATES ARE FIXED PLEASE



శ్రీమద్రామాయణం

రచన: శ్రీమతి కొలకుల సావిత్రి

(గత సంచిక తరువాయి)

ఆ సమయమున బుద్ధిహీనుడగు రావణుడు ఆలోచనాజ్ఞానము లేక శుకుడను వేగును రామునియందు భేదాభిప్రాయము గలిగించుటకై సుగ్రీవుని కడకు రహస్యముగా పంపెను. ఆ శుకుడు పక్షిరూపము దాల్చి ఆకాశమార్గమున సముద్రమును దాటి వచ్చి సుగ్రీవుని గలిసికొని రావణుడు చెప్పిన సందేశము నిట్లు తెలియజేసెను. "వానరరాజా! లంకేశ్వరుడైన రావణుడు నీయందుగల ప్రేమాభిమానములచే నన్నిటకు పంపెను. నీవు సత్కులమున బుట్టిన సూర్య పుత్రుడవు. బ్రహ్మ మునిమనుమడ వగుటచే మారాజునకు బంధువు. అతని తోడబుట్టినవానితో సమానుడవు. నీవు నిష్కారణముగ రావణునితో పగబెట్టుకొనుట తగదు. అల్పబలుడైన రాముని నాశ్రయించుటవలన నీకేమి ప్రయోజనము? రావణుడు వాంఛించి రాముని భార్యను గొనిపోవుటవలన నీకేమి చేటు వాటిల్లినది? నీ సొత్తేమిపోయినది? నీవు బాగుగా నాలోచించి కిష్కింధకు మరలి పోవుట ఉత్తమము; నీకు నీ సేనకు శ్రేయస్కరము. లంకను ప్రవేశింప నెవరికి శక్యము కాదు," అని చెప్పగా సుగ్రీవుడు కోపముతో వానిం జూచి, "ఓరీ మూర్ఖుడా! పోయి మీ రాజుతో చెప్పుము. మీ రాజు నాకు సోదరుడు కాడు. అతడు క్రూరాత్ముడు. అతడు నా మిత్రునకు శత్రువగుటచే నాకును శత్రువే. త్వరలో మేము లంకాపురిపై దండెత్తివచ్చి బంధుమిత్రాదులతో మీ రాజును వధించి లంకను ధ్వంసము చేసి మీ రాజు దుష్టప్రభుత్వము నరికట్టెదము. శ్రీరాము నెదిరించి బ్రతికియుండునని తలచు రావణుడు శుద్ధ మూర్ఖుడు. రాఘవుని కలుకుటమ్ముల బారినుండి తప్పించుకొనుట దుర్లభము. రాముడు తప్పక అతని ప్రాణముల తీయగలడని చెప్పుము. మీ రాజుతో నేను చెప్పినట్లుగా ఈ సంగతులన్నియు తెలియజేయుము. పొమ్ము." అని గంభీరముగా పలికెను.

అట్లు వెనుదిరిగిపోవుచున్న శుకుని వానరులు చుట్టుముట్టి వానిని పడద్రొక్కి చావమోది క్రిందబడద్రోసి నానావిధముల బాధించుచుండ శ్రీరాముడు వాని ఆర్తనాదము విని వానరుల నివారించి వేగున ఆవలిగట్టు చేరిన పిదప పంపివేసెను. అంత శుకుడు శీఘ్రగతిని లంకాపురి జేరి జరిగినదంతయు రావణునకు విన్నవించెను.

శ్రీరామచంద్రుడిట్లు దర్భశయనమునం దుండి కఠినదీక్షతో మూడు దివారాత్రములు సముద్రుని నుపాసించుచు గడిపెను. కాని సముద్రుడు కరుణించి స్వస్వరూపము చూపడాయెను. సముద్రుని మానమునకు శ్రీరాముడు మహోగ్రుడై కండ్లెఱ్ఱజేసి దరినున్న లక్ష్మణుని గాంచి, "సౌమిత్రీ! ఈ సాగరుడు గర్వించియున్నాడు. ఎంత ఆరాధించినను నాకు ప్రత్యక్షమాయకున్నాడు. సత్పురుషుల శాంతము, క్షమ, ఆర్జవము ప్రియభాషణము మున్నగు సుగుణములు చూపినయెడల దుర్జనులా సద్గుణములను అసామర్థ్య లక్షణములుగా భావింతురు. తన్నుతాను పొగడుకొనువానిని, మోసగానిని, దయావిహీనుని, అన్యాయముగా ప్రవర్తించువానిని, సజ్జన దుర్జనులనుగూడ బాధించువానిని ఈ లోకము గారవించును. మంచి మాటలచే కీర్తినిగాని, యశస్సునుగాని, సమరవిజయమునుగాని పొందుటకు వీలుగాదు. శాంత మిట్టివారి యెడ పనికిరాదు. తమ్ముడా! ఇప్పుడే చూడుము. నా బాణములచేత ఈ సముద్రుని వేగమును స్తంభింపజేసెదను. ఈ సముద్రమునందు మహాసర్పములను, మహోన్నతమైన ఆకారములుగలిగిన మత్స్యములను నా బాణములచే ఛేదింపగా నా పీనుగులు గుంపులు గుంపులుగా తేలగలవు. ఈ సముద్రునితో సమరము సల్పి నింకింపజేసెదను. లక్ష్మణా! తెమ్ము. నా ధనుర్బాణములనిమ్ము. ఇదిగో! ఈ సముద్రుని ఇంకించెదను." అని గర్జించి పలికి శ్రీరాముడు విల్లు చేబూని ఆగ్రహముతో కన్నులు గిరగిర త్రిప్పుచు ప్రళయకాలాగ్ని

సేతు బంధనము

హోత్రుని వగిది ప్రజ్వరిల్లుచు వింటబాణముల సంధించి నా నిశితసాయకములను సూటిగా సముద్రుని మీద ప్రయోగించెను.

ఆ కలుకుటమ్ములు పాతాళమునకు దూసికొనిపోవ సముద్రమున నున్న జలచరములన్నియు బెదిరి సల్లకల్లోలమై క్షోభించుచుండ, సముద్రఘోష అధికమై అందు గొప్ప ప్రవాహములు లేకెత్తెను. సముద్రమంతయు నొక్క క్షణములో కల్లోలమయ్యెను. మహోగ్రుడైయున్న దశరథనందనుని బాణప్రయోగముచే గాడ సముద్రమందలి జలము లెండి జంతువుల్లు మాడిపోయి ఎడారిభూమియై దుమ్ము లేగుచున్నట్లుండెను. రాముడు బ్రహ్మాస్త్రమును సంధింపబోవుచుండెను. ఆ క్షణమున ప్రకృతియంతయు సల్లకల్లోల మగుచుండెను. ప్రాణులన్నియు భీతిల్లి గడగడ వడంకుచు పెడబొబ్బలు పెట్టుచుండెను. అంత సముద్రుడు ఉపేక్షసేయుట తగదనితలచి మేరుపర్వతమునుండి ఉదయించు సూర్యునివగిది జలమునుండి పైకిలేచి రాఘవునిజూచి అంజలిఘటించి, "ఓ మహానుభావా! రామచంద్రా! భూమి, వాయువు, ఆకాశము, జలము, వెలుతురు అను నీయైదు పదార్థములు ప్రకృతిసంబంధమును గలిగి విశ్వమునందు నియతక్రమము ననుసరించి తమతమ స్వభావములందే యుండును. విశాలమై మిక్కిలి లోతుగలిగి అలలతోగూడి యుండుటే నా స్వభావము. అట్టి ప్రకృతి స్వభావము నెట్లు విడనాడుదును? అది అసాధ్యము. కాని రాఘవా! నేను మీకొక సాయము మాత్రము చేయగలను. వానరులు నాయందు రాళ్ళు, కర్రలు, చెట్లు వేసి సేతువు కట్టునని అనతీయుము. నేను సేతువు కట్టుటకు వారి కనువైన స్థలమున జూపి బండరాళ్ళను చెట్లను నాయందు నిలువుగొని సేతుబంధన మొనర్పగోరెదను. ప్రభూ! నీతో నున్న వానరసేనయందు విశ్వకర్మపుత్రుడగు నలుడను వానరుడు కలడు. అతడు నాయందు వారధి కట్టుటకు సమర్థుడు. నేను కట్ట ధరించుటకు సిద్ధముగానున్నాను. రామా! నీకు జయము కలుగుగాక!" అని చెప్పి సముద్రుడంతర్ధాన మయ్యెను.

అంత రాముని ఆనతిచొప్పున వారధి కట్టుటకు వానరులు గుంపులుగుంపులుగా అడవులకు, పర్వతప్రాంతములకుపోయి మహావృక్షములను, గొప్ప రాళ్ళను పెకలించి తెచ్చి సముద్రమున పడవైచుచుండిరి. మహాబలిష్ఠులగు వానరులు పెద్దపెద్ద బండరాళ్ళను తెచ్చి జలముల వైచుచుండిరి. అట్లు సముద్రమున పర్వతములను పడవేయుచున్న ధాటికి నీరు పైకెగిరి ఆకాశమున వ్యాపించుచుండెను. నలుడు వానరులు చేయుచున్న పని సక్రమముగా నుండునట్లు పర్యవేక్షణ చేయుచుండెను. మిగిలిన వానరనాయకులు వానరు లుత్సాహముతో పనిచేయుట చూచుచుండిరి. వారధిగట్టు సమతలముగా నుండుటకు రాళ్లు చెట్లు వేయగా నేర్పడిన లోతులలో పచ్చగడ్డి, కఱ్ఱపుల్లలు వేసి చక్కబెట్టుచుండిరి. మట్టము చూచుటకై కొంతమంది వానరులు దారములు పట్టుకొని కొలచుచుండిరి. అట్లు వానరులు సేతువును గట్టుచున్న ధ్వని సముద్రఘోషను మించెను. ఉత్సాహపూరితులైన వానరుల తోడ్పాటుతో నలుడు ఐదుదినములు కష్టించి సముద్రమధ్యమునుండి సువేల పర్వత సమీపమువరకు సేతుబంధనము గావించెను. నలుడు నిర్మించిన నూతనవారధి సుందరమై సముద్రమున కడ్డముగా ఆకాశమున స్వాతి నక్షత్రపథమువలె ధవళకాంతులచే వెలుగొందెను. అద్భుతసేతునిర్మాణమును ఆకాశమునుండి వేడుకతో వీక్షించుచున్న దేవ, గంధర్వమహర్షులు ఆశ్చర్యచకితులై పరమోత్సాహముతో శ్రీరాముని స్తోత్రము చేసిరి. పూర్తియైన వారధినిగని వానరులు పరమానందముతో గంతులిడుచు కిలకిలారావములు సల్పిరి. అంత శ్రీరామలక్ష్మణ సుగ్రీవులు వానరసైన్యముతోగూడ సేతువుపై నావలి యొడ్డునకు బయలుదేరిరి. శ్రీరాముని హనుమంతుడు, లక్ష్మణుని అంగదుడు భుజములపై నెక్కించుకొని మహాంబుధిదాటి ఆవలిగట్టు చేరిరి. అట్లు వానరసైన్యమెల్ల సముద్రమును దాటి ఆవలియొడ్డు చేరెను. ఆ సువేలపర్వత ప్రాంతమున శీతజలమును, ఫలవంతములైన వృక్షములు సమృద్ధిగానుండు తావునజూచి సుగ్రీవుడు అపారవానరసైన్యమునట విడిది చేయింపజేసెను.

అప్పుడు లంకాపురమున రావణుని వేగు శుకుడు రామాదులనుండి మరలివచ్చి రాక్షసేంద్రుని కిట్లు విన్నవించెను, "మహాప్రభూ! నేను సముద్రపు టుత్తరపు టొడ్డుచేరి నీవు చెప్పిన చొప్పున సుగ్రీవుని కలిసికొని ఎల్లవిషయములు సవిస్తరముగా తిన్ననిమాటలతో చెప్పితిని. కాని నాశ్రమ వృథా అయ్యెను. నన్ను చూచినదే తడవుగా వానరులు నన్ను చుట్టుముట్టి నానావిధముల బాధించి కొనప్రాణములతో వదలిపెట్టిరి. రాజేంద్రా! విరాధ, కబంధ, ఖరులను వధించిన ఆ రాముడు సముద్రముమీద అద్భుతముగా వారధి కట్టించి సుగ్రీవుని సేనతోగూడ సముద్రమును దాటి వచ్చియున్నాడు. వారెట్లో సీతాదేవి బంధింపబడియున్న తావును కనుగొనియున్నారు. పర్వతములంబోలె ఎలుగుబంట్లు, కొండముచ్చులు, కోతులు గొప్ప గొప్ప సమూహములుగా సముద్రమును దాటి వచ్చి లంక ప్రాకారముచెంత యుద్ధసన్నద్ధులై యున్నవి. భూప్రదేశమంతయు ఈ అఖండ సైన్యముతో కప్పబడియున్నది. ప్రభూ! ఇప్పుడు చర్చలవలనను, తర్కములవలనను ప్రయోజనము లేదు. ప్రస్తుతము అవలంబింపవలసిన అనుకూలమైన పద్ధతిని ఆలోచింపుము. నీ వారి మేలుగోరిన వాడవైతివేని వారువచ్చి ముట్టడించు నంతలోపల జానకిని శ్రీరాముని కొసంగుము. లేదేని యుద్ధమునకు త్వరపడుము."

అని శుకుడు కలవరముతో విన్నవింపగా రావణుడు విని కోపోద్దీపితుడై కండ్లెఱ్ఱజేసి వానిగని, "ఓరీ శుకా! ఏమిపలికెదవు? దేవ దానవ గంధర్వ శక్తివచ్చినను, సమస్తలోకములు వెంబడించినను నేను సీతను విడువను. సీతను తిరిగి ఇచ్చివేయు మను సంగతి నాతో నెవ్వరు చెప్పవలదు. నాశక్తి తెలియని వాడట్టి నచ్చుమాటలాడును. బహుకాలమునుండి పనిలేక అంబులపొదిలో పడియున్న నా తూపురములు రాముని చీల్పగలవు. నా కలుకుటమ్ముల వాడితనమును గ్రహింపమిచే రాముడు నాతో యుద్ధముచేయ తలపెట్టుచున్నాడు. దేవేంద్ర, యమ, వరుణులను సహితము నా బాణములచే దహింపజేసెదను. నేనెట్లు రాముని, వాని అపారసైన్యమును మట్టుపెట్టెదనో నిదానించి చూడుము." అని తీవ్రముగా పలికెను. తరువాత రావణుడు శుకసారణులను ఇరువురి అమాత్యులంబిలిచి, "మంత్రులారా! వానరసైన్యము సముద్రముపై సేతువుగట్టి రామునితోగూడ దాటి వచ్చియున్నదని వేగులవలన వింటిని. ఇది నిక్కముగా వింతవిషయము. మీరు తక్షణము బయలుదేరి శత్రుసైన్యముల బలాబలములను పరీక్షించి కనిపెట్టివచ్చి నా కావశ్యము తెలియజేయుడు," అని ఆజ్ఞాపించి వారినిం బంపెను. రావణుని యానతిగొని శుకసారణు లిద్దరు వానరరూపములందాల్చి శ్రీరాముడు విడిసియున్న ప్రదేశమునకు వచ్చి వానరసేనలో ప్రవేశించి, ప్రచ్ఛన్నముగ తిరుగుచు వానరసేనయంతయు కలయజూచుచుండిరి. కాని పరిగణింప శక్యముగాని వానరసేన వారికి లెక్కింప దుస్సాధ్యమయ్యెను. అట్లు వానరవాహినిలో గూఢముగా సంచరించుచున్న శుకసారణులను విభీషణుడు కనిపెట్టి వారిని శ్రీరాముని ముందుంచెను. అంత నా శుకసారణు లిరువురు వెఱపుచెంది, ప్రాణములందాశ వదలుకొని రామునిగని "రఘువీరా! మేము మా రాజానతి చొప్పున మీ సేన పరిమితిని కనుగొనుటకై వచ్చిన దూతలము." అని విన్నవింపగా శ్రీరాముడు మందహాసముచేయుచు మృదువుగా వారితో "ఓ రాక్షసులారా! మీరు మా సేననంతయు మీకు విభీషణుండే సమూలముగా చూపింపగలడు. మీరు భయపడవలదు. అస్త్రసన్న్యాసము చేసిన శత్రువుని, దూతలను వధింపరాదని నీతికోవిదులు చెప్పుదురు" అని చెప్పి విభీషణునిగని, "విభీషణా! వీరికి మన సేనాబలము నంతయు పూర్తిగా చూపింపుము. మన సేనను చక్కగా పరిశీలించి మరలిపోగలరు. అభయము వేడుచున్న వీరిని విడిచిపెట్టుము," అని సెలవిచ్చి మరల శుకసారణులంగని, "ఓ దూతలారా! మీరు లంకాపురికి చేరి మీ రాజు రావణునకు నా మాటలుగా నిట్లు తెలియజేయుడు: "ఓరావణా! నీ బలిమితోడ సీత నపహరించుకొని పోయితివో, ఆ బలిమి నిప్పుడు చూపింపవలసిన సమయ

—కొరవ 11.వ పేజీలో



● నేటికి ప్రపంచజ్ఞానంతో వర్తించండి- రేపటికి ప్రజ్ఞతో నవనిర్మాణం చేయండి

● టాల్‌స్టాయ్‌ని, గాంధీజీని అమరజ్యోతులుగా లోకానికి చూపుతున్న వినోబాజీ.

మన ఆహారసమస్య మరింత జటిలమైనది. సేకరించినధాన్యాదులమీదగాక సంఖ్యాబలం మీద ఆధారపడగల విధానంవల్ల జరిగే దే ఇంత. ఇక యిప్పుడు ఆందోళనలు, సత్యాగ్రహాలు ఎన్నిజరిపినా సాగిపోతవి. వాటికి కావలసినంత గుంజాయిష్(అవకాశం)వున్నది. ప్రభుత్వ నిర్లక్ష్యం, ప్రతిపక్షాల ఆర్భాటం మనకు మామూలైపోయినవి.

ఈ స్థితిలో అన్నిపక్షాల ప్రతినిధులు కలిసి ఆలోచిస్తే వాతావరణం కొంతశాంతిని పొందవచ్చును. కాని నిరుపేదల నోటికి బుక్కెడన్నం వచ్చే మార్గం?

ఇందుకై ఆలోచన అవసరం. ఇట్టి ఆలోచన ప్రపంచజ్ఞానం (Commansense), ప్రజ్ఞ రెండూ వున్న వారే చేయగలరు. కిద్వాయ్ అటువంటి మనిషి. అతడిని మనం తెప్పించలేముగనక భూమండలంలో వున్న వారితోనే పని పూర్తిచేసుకోవలెను. నన్నడుగుతే, పట్టాభి, రాజాజీ, లోహియా-ఈ ముగ్గురినీ పిలిచి ఆహారసమస్యను వారికప్పగిస్తే ప్రధాన మంత్రిపైవున్న భారం తేలికవుతుంది. సూక్ష్మంలో మోక్షం సంపాదించగల నిశితమైన బుద్ధివున్నది వీరికి.

మనవద్ద ఎన్నో జలాశయాలు, చిన్నవి, పెద్దవి, పాతవి మరమ్మత్ కావలసియున్నవి. గ్రామస్థుల కంట్రిబ్యూషన్‌తో నిమిత్తం లేకుండా, నేరుగా ప్రభుత్వము ఈ కుంటలను చెర్వులను బాగుచేయించవలెను. పూర్తిగాని ద్వితీయ పంచవర్ష ప్రణాళిక సమయంలో యిది ఆరంభం కావలెను.

రెండవది:—పంటలప్పటి ధరలకు, మార్కెటులో కరువరివుండే ధరలకు వుండగల విపరీత భేదాన్ని రూపుమాపవలెను. ధరలధికమైతే దాని లాభం రైతుకు చెందేమార్గం స్థిరంగా వుండవలెను. మిల్లులు లేక దంపుడు బియ్యం సొసైటీలు రైతుల సంఘాలకు చెంది వుండవలెను. క్రమంగా ధాన్యసేకరణ వ్యవసాయకుల సహకార సంఘాల పరంగా వుండవలెను.

మనం నిర్మించే బ్రహ్మాండమైన ప్రాజెక్టులు ఎరువుల ఫ్యాక్టరీలు ఉత్తరోత్తరా దేశానికి ఉపకరించేవే గాని ప్రస్తుతానికి సులభంగా చేయదగిన పనులను విస్మరించరాదు.

నేటికి ప్రపంచజ్ఞానంతో వర్తించండి, రేపటికి ప్రజ్ఞతో నవనిర్మాణం చేయండి.

◆ ◆ ◆

టాల్‌స్టాయ్ జన్మదినోత్సవం అక్టోబర్ 14-న జరిగింది. 'సోవియట్ భూమి' టాల్‌స్టాయ్ చరిత్రను విపులంగా ప్రకటించింది. టాల్‌స్టాయ్ ఘనతను, మహిమనుగూర్చి మాస్కో రేడియో ప్రసారాలనేకం జరిగినవి. టాల్‌స్టాయిని ఇంతగా సంస్మరించే సందర్భాన్ని వీక్షించి ఒక వికట విమర్శకుడనెనుగదా: 'రష్యా టాల్‌స్టాయిని అనుసరిస్తున్నదా?' ప్రక్కనున్న, ఆ జాతి వాడే మరొకడు వెంటనే అందుకొని 'అనుసరిస్తున్నది—భారతదేశం గాంధిని అనుసరిస్తున్నట్లే' అన్నారు.

విమర్శకుల వికటమైన వ్యాఖ్యలేమిగాని, నిజంగా యోచించిచూస్తే లోకం టాల్‌స్టాయిని, గాంధిని, బుద్ధుణ్ణి అర్థంచేసుకుని సంచరించవలసిన సమయంవచ్చింది.

ఒకదేశం ప్రహ్లాదుణ్ణి, ఒకదేశం హిరణ్యకశిపుణ్ణి అనుసరిస్తే కుదరదు. లోకమంతా కలిసి ఏదైనా ఒక సవ్యమైనమార్గాన్ని అనుసరిస్తే గాని బ్రతుకలేని సమయంవచ్చింది. జమానేకీ పుకార్ అంటారే ఇదేఅది. అనగా యుగధర్మసదృశమైన సమయానుకూల పరివర్తన ప్రస్తుతం యిట్టిదైవుండకతప్పదు.

ఇది, గాంధి – టాల్‌స్టాయ్, వంటివారు ఉపదేశించిన త్రోవనే లభ్యంకాగలదు.

వీరు ఉపదేశించిన మార్గానికి భిన్నంగా, చుక్కెదురుగా ప్రవర్తించి, దాని ఫలితాన్ని అనుభవించాము, అనుభవిస్తున్నాము.

అందువలన దోపిడి – హింసైకమార్గాన్ని విడిచి, నలుగురుకలిసి ప్రేమైకమార్గాన్ని నడిచి లోకాన్ని ఉద్ధరించి తమ్ముతాము రక్షించుకొనడమే కలుముబడిగల పెద్దలకు శ్రేయస్కరం. గాంధిని, టాల్‌స్టాయిని క్రియాత్మకంగా అనుసరించేమార్గం యిదే.

Hang together or be Hanged అన్నారు, అంటే, కలిసిమెలసిండి లేకుంటే చావండి అని తాత్పర్యం. మన ప్రాపంచిక స్థితి అట్లేవున్నది. ఇది నయమేగదా!

◆ ◆ ◆

ఇంకొక సంగతి మరచినాను. వినోబా జన్మదినోత్సవం. అక్టోబర్ పదకొండున జరిగింది. టాల్‌స్టాయిది అక్టోబర్ 14-న ఎంత సన్నిహితం! ఉభయుల అభిప్రాయాలు అంతే సన్నిహితం!

భూమిలో వ్యక్తిగత ఆస్తి వుండరాదని టాల్‌స్టాయ్ స్పష్టంగా ప్రవచించినాడు. దానిని కార్యాన్వితం చేయడానికి వినోబా పూనుకున్నాడు.

గాంధికి టాల్‌స్టాయికి వుత్తరప్రత్యుత్తరాలు చాలానడిచినవి. ద. ఆఫ్రికాలో గాంధి అనుచరుల క్షేత్రానికి టాల్‌స్టాయ్ ఫారం అని పేరుపెట్టినారు. టాల్‌స్టాయి అభిప్రాయాలవలన ప్రభావితుడై గాంధితన ఆలోచనలను, కార్యక్రమాన్ని దిద్దుకున్నాడు. రస్కిన్ తర్వాత గాంధి భావనా ప్రపంచంలో గొప్ప ప్రభావాన్ని కలిగించినవాడు టాల్‌స్టాయ్.

తదుపరి టాల్‌స్టాయ్ అభిప్రాయాలను కార్యాన్వితం చేయడానికి గాంధిని అమరజ్యోతిగా చేయబూనిన వినోబా వుద్యమించాడు. ఈ విధంగా వినోబా అటు టాల్‌స్టాయిని, ఇటు గాంధిని ఇద్దరినీ అమరజ్యోతులుగా లోకానికి చూపిస్తున్నాడు.

ముఖ్యమంత్రిగారి క్రొత్త పరిశోధన!

వ్యాపారులు రెండు లెక్కలను వ్రాస్తూ, అమ్మకంపన్ను ఎగవేస్తున్నట్లు, తమకు తెలిసిందని, ఎగవేత లేకుంటే అమ్మకంపన్ను ఆదాయం నాలుగురెట్లు పెరగగలదని ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు చెప్పారు. ముఖ్యమంత్రిగారు ఎంత పరిశోధనమీద ఇంతపెద్ద సత్యాన్ని కనుగొన్నారో ఆశ్చర్యంగావున్నది. ఈ దొంగలెక్కలు పన్నులతోనే పుట్టినవి. ఈపన్నుల ఎగవేతను అరికట్టగలిగితే, ప్రతిసంవత్సరం పన్నులను పెంచుక పోవలసిన అవసరంలేదు. ముఖ్యమంత్రిగారి యీ ప్రకటనలోని భావమేమిటో అర్థంగాదు.

ఇంత పెద్దపరిశోధనజేసినందుకు సంజీవరెడ్డిగారికి మరొక డాక్టరేట్ యిచ్చినా నష్టంలేదు!

లఘు విమర్శలు ::

నాడార్ సాహసం!

జాతీయనాయకులను, జాతీయపతాకాన్ని అవమానపరచిన కరడుగట్టిన కులతత్వవాది రామస్వామినాయకర్ పేరుతో నిర్మించిన ఒక పాఠశాలను, మద్రాసు కాంగ్రెస్ ముఖ్యమంత్రి శ్రీ కామరాజునాడార్ ప్రారంభించారట. ప్రారంభించడమే గాదు, నాయకర్ గారి పేరు పెట్టినందుకు అభినందించారటకూడా!

కాంగ్రెస్ అగ్రనాయకత్వంలో చేరిన నాడార్ యీ సాహసం ఆశ్చర్యం కల్గిస్తున్నది. ద్రవిడకళగంవారి దేశద్రోహ చర్యల వెనుక నాడారు ప్రభుత్వ సానుభూతి వున్నదని వ్యతిరేకులు ఆరోపించడాన్ని ఇక ఎట్లా ఆక్షేపించగలగలం?

★

సముచితం

బొంబయి సమస్యను పునఃపరిశీలించుటకు తంటేలాంటి అక్షేపణ లేదన్నారు ప్రధాని నెహ్రూ. రాష్ట్రపతి రాజేంద్రప్రసాదు గారు కూడా ప్రజాందోళనబట్టి యీ సమస్యను గూర్చి తిరుగా ఆలోచించడం అవసరమని సూచించినట్లు అనధికార వార్త.

ప్రధానిలోని ఈ మార్పు, బొంబయికూడా భాషారాష్ట్రంగా విభజింపబడుటకు సున్నందు దోహదకరం కావచ్చు. కాని ఆందోళన, అరాజకచర్యలు లేనిదే ఏ సమస్యా పరిష్కారం కాదనే దురభిప్రాయానికి యిది అవకాశమిస్తే, అది చెడు పరిణామాలకు దారితీస్తుంది. నిర్ణయానికి ముందే రాగల పరిణామాలనుగూర్చి దీర్ఘంగా ఆలోచించడం, చర్చించడం, ప్రజాభిప్రాయాన్ని గమనించడం మంచిదిగదా!

బొంబయి సమస్య పునఃపరిశీలనకు ఆశాభావం కలుగుతున్న నేటి సమయంలో, ఆ రాష్ట్రంలోని వివిధ ప్రాంతీయ కాంగ్రెస్ సంఘాల విలీకరణ కృషి జరగడంలోని భావమేమిటో చూడవలసియున్నది.

★

రాజకీయ చిత్రవధ

కృశ్చేవ్ కోపాగ్నికి గురియై అవమానకరంగా గావించబడిన మాజీ రష్యా ప్రధాని బుల్గానిన్ పతనాధ్యాయం యింకా పూర్తికానట్లు లేదు. ప్రధానిత్వంనుండి స్టేట్ బ్యాంకు అధ్యక్షతకు దించబడిన బుల్గానిన్, కమ్యూనిస్టు కమిటీ ప్రిసీడియంనుండికూడా తొలగించబడ్డాడు. అంటే అతని జీవితాంతం దగ్గరలో పడినదన్నమాట!

పదభ్రష్టుడైన మరొక మాజీ ప్రధాని మాలెంకోవ్ ఆత్మహత్య చేసుకున్నాడని మరొకవార్త!

రష్యాలోని యీ అమానుష, అనాగరిక రాజకీయహత్యలకు అంతం ఎప్పుడో తెలి

—కొరవ 10వ పేజీలో

పండిత డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
Diamond Jubilee
1898 1958
ఆయుర్వేదాశ్రమం(ప్రైవేట్)లిమిటెడ్,
మదరాసు-17.

పాత్రుడుగారి బాలసంజీవిని (రిజిష్టర్డు)
పిల్లల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులను నివారించును
డాక్టర్ పిల్లా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్స్
19, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు-4 ఫోన్ నెం. 71354 రు.
బ్రాంచి:- 7, సారంగపాణికోవిల తూర్పువీధి - కుంభకోణము.
అన్ని మందులషాపులలోను దొరకును

జమీన్‌రైతు

శ్రీ విలంబి, భాద్రపద శుద్ధ సప్తమి
28 భాద్రపదం, 1880. (19—9—1958)

వార్తలు-వ్యాఖ్యలు

ప్లాను పునఃపరిశీలన

ద్వితీయ పంచవర్ష ప్రణాళికను నిర్విఘ్నంగా కొనసాగించడం ఎట్లా అనేది ప్లానింగ్ కమిషనుకు పెద్దచిక్కు సమస్యగా పరిణమించింది.

ప్రణాళిక వ్యయభారం, కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలను కలవరపరిచింది. అందువల్లనే, గత మే నెలలో ప్లానింగు కమిషను వారు, ద్వితీయ ప్రణాళిక వ్యయ అంచనాలను గురించి పరిశీలన జరిపారు. ఆ పరిశీలనలో, రు. 240/- కోట్లు మేరకు మన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెటుల లోటును భర్తీ చేసుకోవలసివుంటుందని తెలియచేశారు.

కాని వాస్తవంలో కేంద్రంగాని, రాష్ట్రాలుగాని ఏ క్రొత్త పన్నుల ప్రతిపాదనలను తలపెట్టే స్థితిలో లేవు. బహుశా అందుకు అవకాశాలుకూడ లేవనే చెప్పవచ్చును. ఋణాల మీద వడ్డీలను చెల్లించలేక, అప్పులను తీర్చలేక సతమతమౌతుండే మన ప్రభుత్వాలు క్రొత్త ద్రవ్యవసరులను తలపెట్టడం సాధ్యమయ్యే విషయం కాదు. కేంద్రం ఇచ్చే గ్రాంటు లిస్తేనే గాని జీవించలేని రాష్ట్రాలు కొన్ని వున్నవి. అసలు ప్లాను నిర్వహణ కష్టసాధ్యంగావుండగా ప్రస్తుతం పార్లమెంటు సభ్యులకందజేసిన ప్లానింగ్ కమిషన్ వారి నోట్ లో పరిశ్రమలు ఖనిజాల అభివృద్ధికి మరొక రు. 150/- కోట్లు అదనంగా కావలసివుంటుందని క్రొత్త డిమాండు పెట్టడం ఆశ్చర్యకరంగావుంది. ప్లాను ఖర్చు రు4500/- కోట్ల పరిమితిని చేరవలసి వుంటుందన్నమాట. నిరంతరం రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రంపైకేసే వత్తిడినిబట్టి యీ మొత్తం ముమ్ముందు రు. 4800/- కోట్లకు పెంచబడినా ఆశ్చర్యపడవలసిన పనిలేదు. కనీసం ప్లానువ్యయం రు. 4500 కోట్ల పరిమితిని అందుకోవాలంటే, రు. 390 కోట్ల లోటును భర్తీచేయవలసి వుంటుందని ఆర్థిక ప్రవీణులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వంకూడ రు. 350 కోట్ల లోటు వుంటుందని అంగీకరిస్తున్నది. ఈ మొత్తాన్ని భర్తీచేయుటకు, రాష్ట్రాలను క్రొత్త పన్నుల విధించవలసినదిగా ప్లానింగ్ కమిషన్ ఆదేశించడం వాస్తవ పరిస్థితుల కనుగుణ్యంగా లేదు.

కాని మెడలోతు దుఃఖంలో మోకాటిలోతు సంతోషం అన్నట్లు మనకు విశేషంగా విదేశీ సహాయం లభించడం ఆశాజనకమైన విషయం. ప్రారంభంలో ప్లానింగ్ కమిషన్ భావించిన రు. 1200 కోట్ల ఋణగ్రస్త ఆర్థిక విధానంలో రు. 800 కోట్ల విదేశీ సహాయం లభిస్తే చాలునని, మిగతా రు. 400 కోట్లు మనం దేశంలోనే భర్తీచేసుకోవచ్చునను కున్నారు. కాని ఈ ఏడాది మార్చి మాసాంతానికే రు. 859 కోట్లు మనకు విదేశీ సహాయం లభించింది. ద్వితీయ ప్రణాళిక ముగింపునాటికి విదేశీ సహాయం రు.1350 కోట్లకు మించిపోవచ్చునని ఆశింపబడుతున్నది. దీనికితోడు ప్రత్యేక ఋణాలకు కూడా మార్కెట్ వాతావరణం అనుకూలంగా వుండడంకూడ, ద్వితీయ ప్రణాళిక నిర్వహణకు ఆశాజనకం. అందువల్ల ద్వితీయ ప్రణాళిక నిర్వహణ కష్టసాధ్యమౌతుందని నిరాశ చెందవలసిన పనిలేదు.

కాని ఆహారోత్పత్తి విషయమే నిరాశ నిస్పృహలు కలిగిస్తున్నది. ఈ విషయమై ప్లానింగ్ కమిషన్ పునఃపరిశీలనగూడ అభినందించదగింది గాలేదు. ప్లానింగ్ కమిషన్, కేంద్రప్రభుత్వం తీవ్రకృషిచేస్తేనే, ధరలు అదుపులోకి వచ్చి, దేశీయ, విదేశీ ఋణాలసహాయంతో, ద్వితీయ ప్రణాళిక నిర్విఘ్నంగా కొనసాగింపబడుతుందనటంలో ఏమాత్రం సందేహం లేదు.

కార్యవర్గ తీర్మానం

కేరళలో భద్రతా రహితస్థితి కొనసాగుతున్నదని, కేరళ ప్రభుత్వం పక్షపాత వైఖరి నవలంబించుతున్నదని కాంగ్రెసు కార్యవర్గం తీర్మానించింది. కేరళ పర్యటనానంతరం, కేరళ నిజపరిస్థితుల అవగాహన తర్వాత, ధేబర్ నివేదిక ఆధారంగా కేంద్ర కాంగ్రెసు కార్యవర్గం సముచితమైన తీర్మానమునే గావించిందని చెప్పవలసివుంది. ముమ్ముందు కేరళ రాష్ట్ర కాంగ్రెసు అనుసరించవలసిన విధానాలను గురించి త్వరలో ఒక కార్యక్రమాన్ని కేంద్ర కార్యవర్గం తయారుచేస్తుందట. కేరళ ప్రభుత్వాన్ని నిత్యం చీకాకు పరచాలనే వుద్దేశ్యంగాని, కేరళ కమ్యూనిస్టు మంత్రివర్గాన్ని అప్రతిష్ట పాల్జేయాలనే అభిప్రాయంగాని కాంగ్రెసు కార్యవర్గానికేమాత్రం లేదు. కేరళలో పరిస్థితులు ఆందోళనకరంగా లేవని ఎవరైనా చెప్పగలరా? కాంగ్రెసు వాదులపైన, ఇతర కమ్యూనిస్టేతరులపైన దాడులు, హత్యాప్రయత్నాలు జరగడంలేదా? న్యాయవిరుద్ధంగా కమ్యూనిస్టుపార్టీ సభ్యులు నిత్యపరిపాలనలో జోక్యం కల్పించుకుంటున్నారని, మంత్రివర్గసభ్యుడు శ్రీ కృష్ణయ్యర్ గారే బహిరంగంగా ప్రకటించలేదా? ఇవన్నీ కమ్యూనిస్టులు కాదనగలరా? కావున కాంగ్రెస్ కార్యవర్గ తీర్మానం, కేరళలోని యదార్థ పరిస్థితులను సూచిస్తున్నదేగాని, అసత్యాన్ని సత్యంగా చలామణిచేయు ప్రయత్నించడంలేదు. కావున యింకటనైనా కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వం, ప్రతిపక్షాలపట్ల తన ప్రస్తుత వైఖరిని మార్చుకొని, ప్రజాస్వామ్యం సవ్యంగా అమలు జరుగుటకు ప్రయత్నించుదురుగాక.

పార్టీలకు విరాళాలు

రాజకీయపార్టీలకు జాయింటుస్టాకు కంపెనీలు, విరాళాలు యివ్వకుండా ప్రభుత్వం నిషేధిస్తూ కంపెనీల చట్టాన్ని రాజ్యసభలో కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్‌గుప్త, సవరణ ప్రతిపాదించడం ఆశ్చర్యాన్ని కల్గించినది. టాటా కంపెనీ 10 లక్షల రూపాయలు కాంగ్రెసుపార్టీకి విరాళమివ్వడం, కమ్యూనిస్టుల కన్నుకుట్టింది. అందువల్ల కమ్యూనిస్టులు యీ గగ్గోలు లేవదీశారు. టాటా కంపెనీ నుండిగాని మరొక చోట నుండిగాని కాంగ్రెసు బహిరంగంగానే, ఎట్టి లోపాయికారీతనం లేకుండా విరాళం తీసుకుంది. కాని తాము ఒకప్రక్క బిర్లాతో మలబారులో లోపాయికారీగా పరిశ్రమలు నెలకొల్పుటకు ఒప్పందం కుదుర్చుకొని, అదే నాలుకతో యితరులను నిందించడం హాస్యాస్పదంగా లేదా? 1955లో ఆంధ్రలో జరిగిన శాసనసభ ఎన్నికలలో 8 లక్షలు కమ్యూనిస్టులు ఖర్చు చేశారు. ఇదంతా కష్టజీవుల విరాళాలంటే నమ్మే దెవ్వరు? నిరంతరం రష్యా, చైనాల నుండి దిగుమతయ్యే సాహిత్యపు అమ్మకం, ఇతరత్ర లోపాయికారీ వ్యాపారాలద్వారా లభించే ధనాన్ని తమ పార్టీ విరాళాలుగా వినియోగించుకొనే కమ్యూనిస్టులు కాంగ్రెసును దుయ్యబట్టడం, గాజు గృహాలలో కూర్చుని యితరులపై రాళ్లు రువ్వినట్లుగా వుంటుంది. విదేశాలనుండి ధనసహాయం పొందే దుష్ట సాంప్రదాయం, కమ్యూనిస్టులదేకాని, కాంగ్రెసుది మాత్రం కాదు. పెట్టుబడిదారులవద్ద విరాళాలు పుచ్చుకున్నంత మాత్రాన కాంగ్రెసుప్రభుత్వాలు వారికి లొంగిపోలేదు. ఇన్స్యూరెన్సు కంపెనీలు ఇతర పారిశ్రామిక సంస్థలను జాతీయం చేస్తున్నది. జమీందారీ పద్ధతిని భూస్వామ్య విధానాన్ని రద్దు చేస్తున్నది. ప్రజాక్షేమానికి విరుద్ధంగా ప్రవర్తించడంలేదు. కావున కమ్యూనిస్టులు, యింకటనైనా కల్లబొల్లి ప్రచారాలు కట్టిపెట్టడం మంచిది.

నెహ్రూ-నూన్ చర్చలు

భారత పాకిస్తాన్ ప్రధానమంత్రులు శ్రీ నెహ్రూ, ఫిరోజ్ ఖాన్ నూన్ లిరువురూ ఢిల్లీలో సమావేశమై సరిహద్దు వివాదాలపై జరిపిన చర్చలు జయప్రదంగా ముగిసినవి. సరిహద్దు వివాదాలలోని అన్ని ముఖ్యాంశాలపై ప్రధానులిరువురూ ఒప్పందానికి వచ్చారని భావింపబడుతున్నది. చర్చలు చాలవరకు ఫలించినవని శ్రీ నెహ్రూ వ్యాఖ్యానించుటనుబట్టి, యీ చర్చలు విజయవంతమైనవని భావించవచ్చును. వివాదాస్పదంకాని సరిహద్దు ప్రాంతాలను ఒకేపర్యాయం మార్చుకోవాలని ప్రధానులు అంగీకరించారట. తక్షణంగా తుకేర్ గ్రామంనుండి పాకిస్తాన్ దళాలు ఉపసంహరించుకోబడతాయి. సరిహద్దులను నిర్ధారించేపనిని త్వరగా పూర్తి చేయాలని నిర్ణయించారు. సరిహద్దులలో దొంగరవాణా నిరోధించాలనీ, మామూలు వ్యాపారం నిర్నిరోధంగా జరగాలనికూడ ప్రధానులు భావించారు. సూర్మా ప్రాంతం గురించికూడ ఒప్పందం కుదిరింది. నెహ్రూ – నూన్ చర్చలు ఇండో – పాకిస్తాన్ సంబంధాలు బాగుపడడానికి దోహదకారి కాగలవని భావించబడుతున్నది.

రాయబారి శ్రీ చాగ్లా

బొంబాయి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ యం. సి. చాగ్లా, ప్రస్తుతమున్న శ్రీ జి. యల్. మెహతా స్థానంలో, అమెరికాలో భారత రాయబారిగా నియమింపబడబోతున్నారన్న వార్త సంతోషదాయకం కలిగిస్తున్నది. శ్రీ చాగ్లా న్యాయవాదిగానేగాక, సాహిత్యంలో, లలితకళలలో ఎక్కువ అభిరుచిని ప్రదర్శించి, బొంబాయి ప్రజలలో అన్ని వర్గాలవారి ప్రేమాభిమానాలను పొందినవ్యక్తి. చాల నెమ్మదస్తుడు; సద్గుణశీలుడు. భారత రాయబారిగా శ్రీ చాగ్లా నియామకం మెంతో సముచితమూ, సమంజసమైన దనవచ్చును. జీవిత భీమాకంపెనీకి సంబంధించి ముంద్రా కుంభకోణం గురించి, శ్రీ చాగ్లా నిష్పక్షపాతంగా విచారించి, యిచ్చినతీర్పు యావద్భారత ప్రజల మన్ననలనేగాక, ప్రపంచరాజ్యాల దృష్టినికూడ ఆకర్షించడం గమనార్హం. వారి తీర్పులో పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో మంత్రులు, ప్రభుత్వోద్యోగులమధ్య వుండవలసిన సంబంధాలు నిర్దేశింపబడి భావితరాల వారికి మార్గదర్శకమైనవి. బొంబాయి విశ్వవిద్యాలయం వైస్–ఛాన్సలర్ గా, బొంబాయి గవర్నరుగా, దక్షిణాఫ్రికా భారతీయుల సమస్య సందర్భంలో 1946లో ఐక్యరాజ్య సమితికి భారతీయ ప్రతినిధిగా, శ్రీ చాగ్లా సేవలు చిరస్మరణీయములు. అమెరికాలో భారతరాయబారిగా కూడా శ్రీ చాగ్లా బాగా రాణించగలరనే ఆశించవచ్చును.

భూటాన్‌లో శ్రీ నెహ్రూ

ఈవారం భారత ప్రధాని మన యిరుగు పొరుగు రాజ్యమైన భూటాన్‌కు సుహృద్భావ సందర్శనార్థమై వెళ్లారు. ఇండియా స్వాతంత్ర్యంపొందిన పిమ్మట ఏ భారతీయ నాయకుడు భూటాన్‌ను సందర్శించియుండలేదు. ఇంతకుపూర్వమే టిబెట్, భూటాన్ లను సందర్శించాలని ప్రధాని శ్రీ నెహ్రూ వుద్దేశించియుండెను. కాని చైనా ప్రభుత్వము నెహ్రూగారి టిబెట్ పర్యటనను రద్దుచేసి వుండినందున, టిబెట్ ప్రయాణం లేకపోయినప్పటికీ, భూటాన్‌ను శ్రీ నెహ్రూ సందర్శించదలచాడు. భూటాన్ దాదాపు స్వతంత్రరాజ్యమనవచ్చును. వైదేశిక సంబంధాలవిషయంలో యిండియాను అనుసరించినా, ప్రత్యేక పాలకునితో స్వతంత్ర రాజ్యంగానే వర్ధిల్లుతున్నది. అందువల్ల యిరుగు పొరుగు రాజ్యమైనభూటాన్‌తో మనకు సుహృద్భావ సంబంధాలుండడం అవసరం. నెహ్రూ భూటాన్ పర్యటన, ఉభయదేశాల మైత్రికి దోహదం చేయగలదు. నేపాల్, సిక్కిం వలెనే, భూటాన్ కూడ చైనా–యిండియా సరిహద్దులలో వున్నందున, నెహ్రూ పర్యటనకు ప్రత్యేక రాజకీయ ప్రాధాన్యతకూడ కలదు. పై రాజ్యాల మైత్రిని సంపాదించుటకు కమ్యూనిస్టుచైనా తీవ్రకృషి సాగిస్తున్నది. ప్యాసుపోర్టుకూడ లేకనే, ఈ దేశాల ప్రజలను చైనాలోకి అనుమతించడం జరుగుతున్నది. అందువల్ల ఈ దేశాలను చైనావారివపడకుండా చూచుటకు, ఇండియా ప్రభుత్వం తీవ్రకృషి చేయవలసివుంది. దీనికి నాందిగా నెహ్రూ భూటాన్ పర్యటన తోడ్పడగలదనే భావించవచ్చును.

నందలూరు డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

O. S. No. 50 of 1954.

కూనిపూటి ఆదిలక్ష్మమ్మ - సాకిన - రాజంపేట —వాది.
ముద్దా వెంకటసుబ్బారెడ్డి - సాకిన - పైలపల్లి - రాజంపేట తా॥ —ప్రతివాది.

యీ నెంబరులో వాది ప్రతివాదిశాలూకు షెడ్యూలు దాఖలా స్థావరాస్థి యీలాము నకు లేండి ఏదరు యీలం యీ కోర్టుయెదుట 6–10–58 తేదిన జరుగును. సవాలు దారులు వచ్చి సవాలు చేసుకొనవచ్చును.

షెడ్యూలు:- కడప డిస్ట్రిక్టు రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్టులో చేరిన పైలపల్లి పొలము లోని ప్రతివాది శాలూకు జమీనులకు నెంబరువారి వివరము:-

(4)	ఇనాంతరి	209 పైకి 1—38	పైకి 0—63½	ఇందులోవుండే చీనిచెట్లు 120 తోటి	కొట్టువెల రూ. 750/- లు.
(6)	,,	262	0—83	2–1–3	కొట్టువెల రూ. 900/- లు.
(8)	,,	846	0—47	0–12–10	కొట్టువెల రూ. 400/- లు.
(9)	పట్టాతరి	266	0—49	1–3–0	కొట్టువెల రూ. 500/- లు.

ఈ ఆస్తి.

—యం. రాఘవరెడ్డి - అడ్వకేటు.

45 వేలతో వెంకటగిరి బాలికోన్నత పాఠశాలకు నూత్న భవనములు

శ్రీ సత్యసాయిబాబాగారిచే ప్రవేశోత్సవం

వెంకటగిరి బాలికోన్నత పాఠశాల నూత్న భవనముల ప్రారంభోత్సవం 9 తేది పుట్టపర్తి శ్రీ సత్యసాయిబాబా గారిచే గావించబడింది. ప్రారంభోత్సవసభకు వెంకటగిరి రాజా శ్రీ వెలుగోటి సర్వజ్ఞకుమార యాచేంద్రులు గారు అధ్యక్షత వహించారు.

పాఠశాల భవనాలు, ప్రాంగణము పచ్చని తోరణాలతో, వర్ణ కాంతులు విరజిమ్మే దీపాలతో దేదీప్యమానంగా శోభాయమానంగా వెలసినవి. ఇసుక వేస్తే రాలనంతగా జనం వచ్చారు. వర్షమొస్తున్నా చలించకుండా కార్యక్రమం పూర్తి అయ్యేవరకు ప్రేక్షకులు కూర్చొని విజయవంతం చేశారు.

1949 లో మాధ్యమిక పాఠశాలగా ప్రారంభమైన యీ స్కూలు, 1952 కు హైస్కూలుదశను పూర్తిచేసుకున్నది. ప్రప్రధమంలో స్కూలుకు విద్యార్థిసంఘంవారు ఎంతో పురాతనంగా తమ పాటకాలనిచ్చి పాఠశాలను నిలిపారు. తర్వాత పూర్ హవుస్ ట్రస్టువారి 30 వేల రూపాయల విరాళం, ప్రభుత్వంవారి 10 వేల కంట్రిబ్యూషను, శ్రీమతి కమలా వెంకటరత్నమ్మ గారి 5 వేల విరాళం — వీటితో పట్టణమధ్యంలో, 3½ ఎకరాల ప్రదేశంలో, తొమ్మిది గదులతో యీ నూత్న భవనం నిర్మించబడింది. పూర్ హవుస్ ట్రస్టు నిధితో నిర్మాణమైనది కాబట్టి, స్కూలుకు ప్రధమంలో పెట్టిన విద్యార్థి సంఘం పేరు తీసివేసి, పూర్ హవుస్ ట్రస్టీగా వుండిన మహారాజకుమార్ కీ॥ శే॥ రాజా వెలుగోటి రాజగోపాలకృష్ణ యాచేంద్రులవారి పేరు పెట్టబడింది. స్కూలుకు మహారాజకుమార్ పతీమణి ప్రస్తుతపు స్థలాన్ని నామకార్థం ఇచ్చివ్వడమే గాక, భవన నిర్మాణానికి వెయ్యిరూపాయలు విరాళంగా కూడా యిచ్చారు.

స్వాగతవాది శ్రీ పి. సుబ్బరామయ్య నాయుడుగారి స్వాగత వచనాల పిమ్మట అధ్యక్షత వహించిన రాజాగారు వుపన్యసిస్తూ, వెంకటగిరిలో బాలికోన్నత పాఠశాల నెలకొనడం, దానికి నూత్నభవనాలు లభ్యం కావడానికి తన సంతోషాన్ని వెలిబుచ్చుతూ, ఈ పాఠశాలలోని విద్యార్థినులు సీత సావిత్రి లాంటి మహాపతివ్రతలు చూపిన మార్గాన్ని అనుసరించగలరనే ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

తర్వాత పాఠశాల ప్రధానోపాధ్యాయిని, స్కూలు నేటి వున్నతస్థితికి కారకురాలైన శ్రీమతి త్రిపురసుందరమ్మ గారు స్వాగత పత్రం చదివారు. సలహాసంఘ కార్యదర్శి శ్రీ కె. యల్. నారాయణరావు గారు పాఠశాల

—కొరవ 12 పేజీలో

గ్రామోద్యోగులపై ఆరోపణలు

విచారణ కోర్టులకప్పగించాలని నెల్లూరుజిల్లా కార్యవర్గం తీర్మానం

నెల్లూరుజిల్లా గ్రామోద్యోగులసంఘ కార్యవర్గ సమావేశం 8 తేది నెల్లూరులో జరిగింది.

డిపార్టుమెంటల్ విచారణపేరుతో జరిగే శోధనలవల్ల గ్రామోద్యోగులకు తీరని అన్యాయం జరుగుతున్నదని, కావున అలాంటి విచారణలు కోర్టులద్వారా జరిగే అవకాశము కల్పించవలసిందిగా ప్రభుత్వమును కోరుతూ—

1895 గ్రామోద్యోగుల వారసత్వచట్టము లోని 37 వ సెక్షను 55వ నిబంధనలోవున్న "తగినన్ని యితర కారణములు (any other Sufficient causes) అన్న పద నిర్వచనంలో అధికార దుర్వినియోగానికి అవకాశమున్నది కాబట్టి, ఆ పదాన్ని తొలగించవలసిందిగాను—


రిజిస్టర్డు మైనరు గ్రామోద్యోగికి కూడా వుచిత విద్య వైద్య సౌకర్యములు కల్పించవలసిందిగాను—

సర్వే సెటిల్మెంటు పూర్తియైన గ్రామాల పర్మనెంటు రికార్డులను సర్కారు వారే తయారుచేయించి ఆయా గ్రామోద్యోగులకు సప్లయి చేయవలసిందిగాను—

ఎస్టేటు గ్రామాల ప్రూపింగును గ్రామోద్యోగుల సంఘములతో సంప్రతించి చేయవలసిందిగాను—

జిల్లా ప్లానింగుకమిటీ, బ్లాకుకమిటీలలో గ్రామోద్యోగులకు ప్రాతినిధ్య మివ్వవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించబడింది.

—కొరవ 12 పేజీలో



వెంకటగిరి బాలికోన్నత పాఠశాల నూత్న భవనములు

★ పల్లెలు ★

● కందుకూరుడివిజన్ హైస్కూలు విద్యార్థులసమ్మె
● లేగుంటపాడులో హరిజనులపై దౌర్జన్యం
● చంద్రశేఖరపురం మెడిలిస్కూల్ ప్రారంభోత్సవం

కందుకూరు డివిజన్ విద్యార్థుల సమ్మె

జిల్లాబోర్డువారు హయ్యరు ఫారములకు జీతాలు పెంచినందుకు నిరసనగా పొదిలి, దర్శి, కనిగిరి, కందుకూరు వగైరా హైస్కూళ్ళ విద్యార్థులు గతవారంలో సమ్మె చేశారు. ఈ ఫారాలకు యిదివరకటికంటె ఒక అర్ధ రూపాయజీతం పెంచబడింది.

13 తేది పొదిలిలో శాసన సభ్యుడు శ్రీ యన్. కాశిరెడ్డిగారి అధ్యక్షతన జరిగిన తల్లిదండ్రుల, విద్యార్థుల సమావేశంలో యీ జీతం పెంపకం వెనుకబడిన పొదిలి తాలూకా విద్యాభివృద్ధికి ఆటంకం కాబట్టి, సదరు పెంపకాన్ని రద్దుచేయవలసిందిగా జిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసరుగారిని కోరుతూ తీర్మానించారు. ఈ హెచ్చింపు విషయం స్పెషలాఫీసరుతో సంప్రతించి తుది నిర్ణయం జరిగిన తర్వాతనే విద్యార్థులు జీతములు చెల్లించునట్లుగా కూడా తీర్మానించబడింది. ఈ కార్యక్రమాన్నంతా నిర్వర్తించుటకు పంచాగ్నుల అంకాళంకరయ్య గారు అధ్యక్షులుగా, పలుకుబడిగల వ్యక్తులతో ఒక కమిటీ ఏర్పరుపబడింది. జీతాలు తగ్గించవలసిందిగా కమిటీ తరపున 14 తేది స్పెషల్ ఆఫీసరు గారికి ఒక టెలిగ్రామ్ యివ్వబడింది.

13 తేది పొదిలిలో జరిగిన సమ్మెలో హైస్కూలులోని 443 మంది విద్యార్థులు మొత్తంగా పాల్గొన్నారు. కనిగిరి విద్యార్థులు కూడా ఆరోజు మధ్యాహ్నంనుండి సమ్మె ప్రారంభించారు.

—కూరా వీరాస్వామి

* * *

చంద్రశేఖరపురం మెడిలి స్కూలు ప్రారంభోత్సవం

వెనుకబడిన కనిగిరితాలూకా గ్రామ

—కొరవ 12 పేజీలో

ఆమె తన కూతురు పెళ్లికి డబ్బు నిలవవేస్తోంది

—టాటావారి 501 బారు సబ్బు డబ్బు పొదుపుచేయుటలో ఆమెకు సహాయపడుతోంది!

మీరు టాటావారి 501 బారు సబ్బు కొని యింటి ఖర్చులో డబ్బును మిగుల్చుకోగలరు! దీనిలో చవకైన సబ్బులలోవలె బట్టలను పాడుచేసే పదార్థములు లేవు. దీనితో బాదనక్కర లేకుండా బట్టలను ఉతుకుకోవచ్చును. కనుక అవి చాల కాలము మన్నుతాయి!



టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్

TO. 3317

నెల్లూరు వలుపెళ్ళు

విమర్శకుడు

గవర్నరు కార్యక్రమంలో కొద్ది మార్పు

Xవ్వన్న శ్రీ ప్రకాశంపేటలో నాగార్జున విద్యాలయాన్ని ప్రారంభించిన తర్వాత 10-45 Xగంటలకు నాయుడుపేట, 24 వేదిక పొదలకూరు 6 Xగంటలకే నారుమామిడి చేరుకుంటారు. 25 వేదిక కార్యక్రమంలో మార్పులేదు. Xవ్వన్నది 22 వేదిక ఎన్నెస్పెక్షన్‌లో నారుమామిడి విద్యార్థులు ప్రదర్శించిన వ్యాయామం కూడా 184 సైకిళ్ళ విన్యాసాన్ని చూడాల్సిన పోస్టు పోలేదు.

23 వేదిక ఉదయాన్నే బయలుదేరుతూ, 11 Xగంటలకు మార్కాపూర్ చేరుకుని, సాయంత్రం 4 గంటలకు బహిరంగ సభలో ప్రసంగిస్తారు. రాత్రి మార్కాపూర్‌లోనే బస చేస్తారు. 24 వేదిక ఉదయం 10 గంటలకు ఒంగోలు చేరుకుని, అక్కడ కలెక్టరేట్ ప్రారంభోత్సవంలో పాల్గొంటారు. ఆ తర్వాత ఒంగోలులో ప్రెస్ కాన్ఫరెన్సులో పాల్గొంటారు. ఆ రోజు రాత్రి ఒంగోలులోనే బస చేస్తారు.

25 వేదిక ఉదయం 10—11 Xంటలమధ్య జన్మభూమి ఆఫీసులో కాన్సిల్లర్లను, పురప్రముఖులను, వ్యాపారులను కలుసుకుంటారట.

ఇరిగేషన్ మంత్రి కార్యక్రమం

ఇరిగేషన్ మినిస్టర్ శ్రీ కాటూరి వెంకటేశ్వరరావు గారు 20, 21, 22 తేదీలలో నెల్లూరిజిల్లాలో పర్యటిస్తారు.

20 వేదిన 12-30 Xంటలకు గుంటూరు నుండి రాత్రి మద్రాసు ప్రత్యేక రైలులో బయలుదేరి, రాత్రి 8-30 Xంటలకు నెల్లూరు చేరతారు.

21 వేదిక ఉదయం 8 Xంటలకు ఉదయగిరి వెళ్ళి అక్కడ ఒక బహిరంగ సభలో ఉదయం 10-30 Xంటలకు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. Xవ్వన్నది ఉదయం 11 గంటలకు ఆత్మకూరులో ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తారు. అక్కడ నుండి నేరుగా నెల్లూరు చేరుకుని, రాత్రి అక్కడే బస చేస్తారు.

22 వేదిక ఉదయం 11 Xంటలకు నెల్లూరులో ఒక పబ్లిక్ మీటింగులో ప్రసంగిస్తారు. మధ్యాహ్నం 2 గంటలకు ఆత్మకూరు బయలుదేరి వెళ్ళి, రాత్రి నెల్లూరులోనే బస చేస్తారు.

23 వేదిక ఉదయం 6 Xంటలకు అయ్యప్పగుడి దగ్గర ఒక బహిరంగ సభలో ప్రసంగించి, అక్కడ నుండి నేరుగా మద్రాసు వెళ్ళిపోతారు.

మైకాకార్మికుల అక్రమనమ్మె

వీకారాము మైకాఖని కార్మికులు తిరుగా 11 వేదిననుండి సమ్మె చేస్తున్నారు. Xవ్వన్న 19 మంది కార్మికులను యజమానులు నిరవధికంగా కారణంగా కార్మికులు సమ్మె చేయడం, ఓటరు నిరాహారదీక్ష చూడటం, వి. యస్. పి. శ్రీ ఆనందరాం శ్రద్ధీపురులపల్లి, యజమానులు 12మంది కార్మికులకు చెప్పుకోవటము, కర్మాగారంలో ఉన్న ఫ్యాక్టరీ యాజమాన్యం ప్రభుత్వం మధ్యవర్తిత్వం చేస్తుంటే ఇది ప్రభుత్వం మధ్యవర్తిత్వం చేయడానికి ముందే ఫ్యాక్టరీ మేనేజర్ ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించడం, ఫ్యాక్టరీ ఆవరణలో ఉన్న డాక్టర్ ఆసుపత్రిలో కార్మికులకు వైద్యం చేయకపోవడం, ఫ్యాక్టరీ ఆవరణలో ఉన్న కార్మికులను ఫ్యాక్టరీ మేనేజర్ ఇష్టం వచ్చినట్లు తిట్ట

ఆంధ్రజాతి-హాస్యబ్రహ్మ

హాస్యానికి అంకితమైన రచయిత శ్రీ భమిడిపాటి

శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్య

ప్రపంచంలో నేమి భారతభూమిలో నేమి ప్రతిజాతికీ ఒక విశిష్టత వుంటుంది.

తమిళులకు కార్యదక్షత, గుజరాతీయులకు వాణిజ్యకౌశలము, వంగీయులకు భావుకత, ఆంధ్రులకు నవ్యత్వం విశిష్ట లక్షణాలు.

ఆంధ్రజాతి ఉద్వేగపూరితమైన జాతి. ఎల్లప్పుడు నవ్యత్వాన్నే కోరుతుంది. కనపడిన కొత్తదనాన్ని వరించి, ఇంతలోనే అది పాతపడి పోయిందని పరిహసించి, మరొక కొత్తదానికోసం పరుగులెత్తుతుంది. ఇదే మతంలోను, వస్తుశిల్పంలోనూ, పూర్వం జరిగింది.

ఆంధ్రజాతి తన మతాన్ని వీడి, ఉత్తర భారతంలో ఉద్భవించిన బౌద్ధాన్ని స్వీకరించి, దానికొక నవ్యతను కల్పించి, ఇతర దేశాల్లోకూడా వ్యాపింపచేసింది.

కృష్ణా, గోదావరీ తీరాలలో అత్యధికంగా కనపడే బౌద్ధస్తూపాలే యిందుకు ప్రబల ప్రమాణం.

ఇరవయ్యో శతాబ్దంలో వచ్చిన ఏకేశ్వరోపాసన, ఏకపంక్తిభోజనం, వితంతు వివాహం, బెంగాలి చిత్రకళ, ఇవన్నీ ఆంధ్రభూమిలో అధికంగా అడుగు పెట్టినవే.

రాజకీయంగా, జస్టిస్ పార్టీ, అనంతరం కాంగ్రెసు, సోషలిజం, కమ్యూనిజం, రాడికలిజం, ఫార్వర్డుబ్లాకు ఇవన్నీ ఆంధ్రజాతిలో వ్యాపించినవే!

'బాక్ వర్డుబ్లాకు' ఎవరు పెట్టలేదుగాని పెట్టె అందులో చేరటానికి ఆంధ్రుడు ముందడుగే వేస్తాడు!

అట్లాగే సాహిత్యంలోకూడ, ప్రపంచంలో పుట్టిన ప్రతిపద్ధతి మనకవులు స్వీకరించారు.

ప్రథమంగా రొమాంటిజమ్, అభ్యుదయ రచన, ప్రక్రియలిజమ్, మొదలగునవి ఎన్నో!

ఎప్పటికప్పుడు జాతకులుచేసి, విగ్రహాలు భుజాలమీద మోసుకొని, కోపంరాగానే పారేసిపోవడం మనప్రత్యేకత.

ఇన్ని విభిన్న సంస్కృతులు, సిద్ధాంత రాద్ధాంతాలతో వున్న మనజాతి ఎలా వూపిరి పీలుస్తుంది?

ముందు వెనకలు ఆలోచించకుండా హాయిగా సాగిపోవడమే మన విశిష్టత. నిరంతరచలనమే మనగమ్యం.

సీరియస్ గా మనం దేన్నీ తీసుకోం. ఎంత తీవ్రఘట్టమైనా, మనకు అర్ధరహితంగానే తోచి, ఫక్కున నవ్వేస్తాం.

దాహంగొనివున్న మన శ్రీనాథుడు, తిరిపమున కిద్దరాలా? గంగవిడుము పార్వతి చాలున్' అన్నాడు.

మనలోవున్న నవ్యత మరొకరిలో లేదు. ఈ నవ్యతే మనం కవులజాతిగా రూపొందటానికి కారణం అయ్యింది.

కవితలో కొత్తపోకడలు పోవుటలో మనకుమించినవారు లేరు.

పాశ్చాత్య, ప్రాచ్యభాషల్లోని కవితలో ఎక్కడలేనంత ఛందో వైవిధ్యం మన తెలుగులోవుంది. ఇది తెలుగుజాతి కవులకు దానికి మరో నిదర్శనం.

నియమపాలన మనకు సంబంధించింది కాదు. స్వేచ్ఛ, స్వాతంత్ర్యం మనకు పుట్టుకతోనే వచ్చినవి.

వాస్తవికత మనదృక్పథంకాదు. కలలు కనడమే మనజాతి లక్షణం. అందుచేతనే రాజకీయాల్లోనూ, పత్రిక వాణిజ్యాల్లోను, పరిశ్రమల్లోను, మనం రాణించలేం.

ఆంధ్రజాతికి నాయకుడు లేడు. ఏ ఒక్కరి నాయకత్వం మనజాతికి చుక్కెదురు. భిన్నత్వం మన ప్రత్యేకత, నిర్లక్ష్యమే మనలక్ష్యం.

తెలుగువారిలోవున్న తిక్క, మరొకరిలో లేదు. ఈ తిక్క ఎవరిలో యెంత యెక్కువగా వుంటుందో అంత అధికం తెలుగువాని స్వభావం గోచరిస్తుంది.

"తిక్కకొంతలేక తెలుగువాడిటులౌను,
తెలుగుదనములేదు తిక్కలేక;
తెలుగుజాతి కవియె తిక్కనామాత్యుడు
వాస్తవమ్ము శాస్త్రి వారిమాట."

ఆంధ్రజాతి గుణాలన్నీ ప్రకాశంగారిలో మూర్తీభవించి నందువల్లనే, ఆయన నాయకుడు కాగలిగాడు కొంతవరకు.

ఇక భమిడిపాటివారిని గురించి: మనలో హాస్యరచయితలు కొందరు పుట్టినారు. వారివారి దృక్పథాలు వేరు.

కామేశ్వరరావుగారి విశిష్టత ఏమంటే; మనజాతిని గురించి పూర్తిగా గ్రహించి, అతెలుసుకున్నదంతా తేటతెల్లంగా హాస్యరసంలో తెలిపిన మనిషి.

బిరుదులు కొందరిని పెంచుతాయి, కొందరిని దించుతాయి. ఆయనకు 'హాస్యబ్రహ్మ' చక్కగా కుదిరింది.

పుష్పసౌరభాలవలె, 'హాస్యబ్రహ్మ' 'భమిడిపాటి' కలిసి మెలిసిపోయినవి. 'నీకుంగాక కవిత్వ మెవరికినంచు మీదెత్తిక' అని శంకరునితో ధూర్జటి చెప్పినట్లు, హాస్యానికి అంకితమైన రచయిత భమిడిపాటి. ఆయనకు హాస్యము సాధనము మాత్రమే కాదు, సాధ్యముకూడ.

ఈ సంగతి గుర్తించే, "ఈ దేశములో హాస్యము ఒకనిదే సొత్తు. నవ్యసాహిత్య శాఖలలో ఏపని అయినా ఒకడు చేసింది, ఇంకొకడు చేశాడుగాని ఈ భమిడిపాటి కామేశ్వరరావుగారు చేసిన హాస్యరచన మరియొకడు చేయలేదు" అని నవ్యసాహిత్య పరిషత్ పఠాధ్యక్షుడుగా కవి సమ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు శ్లాఘించారు.

భమిడిపాటివారు ఆంధ్రజాతిని దర్శింపగలిగినారు. వారివారి సంస్కారాన్నిబట్టి అదిహృదయగతం కాగలదు.

ఆయన హేళన, ఎగతాళి చేయలేదు. స్త్రీయజాతి వికాసానికి అనవసర లక్షణాలను గర్హించారు. ఆయన క్రోధ ఎరిగిన వారెందరున్నారో?

ఆయన తెలుగుజాతి లక్షణాలను గ్రహించినవాడే కాదు, తెలుగు మాటలమర్మం తెలిసినవాడుకూడ.

మాట విలువ తెలుసుకొని దానిమీద అధికారం కొంత తపస్సుచేసిన మహానుభావుడాయన.

ఆయన మనలనందరిని ఎంత నవ్వించారో అంత నవ్వనివాడు.

కామేశ్వరరావు స్వాభావికంగా అధిక గంభీరులు. అయినప్పటికీ హాస్యరసైకజీవి. ఆంధ్రులకు హాస్యరసపక్షపాతాలను తెలిపిన ప్రతిభాశాలి. హాస్యరచనలకు ఉన్నత స్థానం లేవాలని కృషి చేసినవాడు. హాస్యరచయితలలో ప్రథమంగా బిరుదు గాంచిన హాస్యబ్రహ్మ.

ఈ శిక్కుల మాస్టరుకి హాస్యరచన అలవడడం ఆంధ్రుల అదృష్టం. ఆయన రచనలలో పరిశీలన (Observation) అధికం. గణిత శాస్త్రజ్ఞుడు కనుక ప్రతిది ఎనలిటికల్ గా ట్రీట్ చేసేవాడు.

'బాగుబాగు' రచన ప్రారంభించి బాగు బాగు అనిపించుకున్న మహాభాగుడు మన భమిడిపాటి.

అధిక హాస్యరచనలు చేసి అధిక ప్రశంసలు అందుకొన్న అదృష్టవంతుడాయన.

ఆయన రచనల్లో విద్వత్తు, లోకజ్ఞానం, విమర్శనాపటిమ కనపడుతుంది.

కవి సత్యాన్ని సౌందర్యంగా చెప్పి రంజింపచేస్తే; హాస్యరచయిత అసత్యాన్నే చెప్పి నవ్విస్తాడు అని ఆయన అన్న మాటలు అక్షరాల సత్యం.

ప్రపంచప్రఖ్యాతుడయిన ఫ్రెంచి నాటకకర్త మోలియర్ ను మనకు పరిచయంచేసిన ప్రఖ్యాతికూడా ఆయనకే దక్కింది.

ఆయన నాటకాలు వ్యాసాలు విమర్శనలు కథలు వ్రాశారు. ఏమివ్రాసినా, రసము హాస్యరసమే.

రూపకరచనలో ఆయనశ్రేష్టుడు.

వ్యాసరచనలోనూ ప్రవీణుడే.

ఆయన రచనలు హాస్యరస భరితాలైనట్లే ఇతివృత్తానికి పెట్టినపేర్లుకూడా ఒకవిశిష్టత కలిగినవ్వించేవే. అద్దెకొంపల హంగామా, కాఫీదేవాలయం, వద్దంటేపెళ్ళి, ఎప్పుడూయింతే, అయోమయవిమర్శ, బాగుబాగు మొదలగునవి.

అట్లాగే సంపుటాలపేర్లుకూడా సార్థకనామములుకలవై, హాస్యజనకములైవుండును. 'అప్పుడు,' 'ఇప్పుడు', 'అవును' 'గుసగుసపెళ్లి' 'అన్నీ తగాదాలే'

ఆయనపాత్రల్లో, భాగయ్య, పర్వతాలు, నవరసమూర్తి కవ్వించి నవ్వించే హాస్యపాత్రలు.

ఆయన హాస్యరచనలు అనితరసాధ్యములు.

కామేశ్వరరావుగారి జన్మభూమి భీమవరం తాలూకాలోని ఆకివీడు. తండ్రి నరసావధానులుగారు వైదికుడు. వేదాధ్యయనం చేసినవాడు.

కామేశ్వరరావు భీమవరంలోను, ఏలూరులోను చదివినపిమ్మట, పిఠాపురపు రాజాగారి కాలేజిలో చదివారు.

కాకినాడ హైస్కూల్లోను, ఇతరత్రాను ఉద్యోగం కొంతకాలం చేశాడు. 1922 ఎల్ టీలో గెలిచినది లగాయతు, తుదివరకు రాజమండ్రి వీరేశలింగంగారి ఆస్తికోన్నత పాఠశాలలో గణితోపాధ్యాయులుగా వున్నారు.

రెండేళ్లు ప్రధానోపాధ్యాయులుగా వున్నారు.

1957 ఏప్రిల్ 27 తేదిన షష్టిపూర్తి రాజమండ్రిలో జరిగింది.

షుమారు ముప్పది గ్రంధాలు రచించారు.

సంస్కృతాంధ్రాంగ్లం బాగా చదివారు. గురుజాడవారిని గురువుగా భావించారు.

సంగీతం బాగా తెలిసిన వారగుటచేత నిత్య జీవనంలో సంగీతం వుండాలనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు.

ఆయన రచనల్లో ప్రత్యేకంగా పేర్కొన

—కొరకు 9-వ పేజీలో

మాగాణిభూమి లీజుకు

ప్రకటన

C. A. S. నెం. 324/2A&2B లోని 4 ఎకరములు 87 సెంట్లు మాగాణి భూమిని 1958-59 సం॥మునకు అద్దెకు తీసుకొని వ్యవసాయము చేసుకొనువార్కు 25-9-58 తేది ఉ॥ 9 గం॥కు బహిరంగముగా మున్సిపలుఆఫీసులో వేలం వేయబడును. సదరు ఏలము షరత్తులకు, గుత్త నిబంధనల వివరములు మున్సిపలు ఆఫీసు పని చేయుకాలములో విచారించి తెలిసికొన వచ్చును.

—జి. నరసింహస్వామి, కమీషనరు.
నెల్లూరు మున్సిపాల్టీ, నెల్లూరు 13.9.58

రాజమండ్రి డి॥ ము॥ కోర్టులో

O. S. No. 18/52. E. P. No. 30/58.

సేటు గోకాచాల్ చోమాజామల్ ఫరం - By its పార్ట్నరు గోకాచాల్ - సాకిన్ - రాజమండ్రి ... —వాది.

1. ఆదుర్తి నరసింహమూర్తి 2. ఆదుర్తి లక్ష్మీ నర్సాయమ్మ సా॥ రాజమండ్రి. —ప్రతివాద్లు.

యీ నెంబరు డిక్రీప్రకారము ప్రతివాద్లవల్ల రావలసిన బాకీకి ప్రతివాద్లు తాలూకు ఆస్తి జప్తుచేయించినారు సదరు ఆస్తికి వేలం షరతులు నిర్ణయించుటకుగాను ప్రతివాద్లకు Sale Notice నిమిత్తం 8-10-1958 తేదికి వాయిదా వేయబడినది గనుక సదరు తేదిని పగలు 11 గంటలకు పైకోర్టులో హాజరయి ఆక్షేపణలు వున్నయెడల చెప్పుకోవలెను.

—కొల్లూరి సూర్యప్రకాశరావు,
వాది అడ్వకేటు

నెల్లూరు జిల్లాజడ్జిగారి కోర్టులో

O. P. No 126 of 1958.

కంచర్ల పెంచలమ్మవగైరాలు —పిటీషనర్లు.

కోవూరు తా॥ పడ్వేరు గ్రామకాపురస్తుడు కంచర్ల శేషపనాయుడు Bombay mutual Life Assurance సొసైటిలో నెం 90211 రు పాలసీలో 14-11-38 తేదిన రూ. 2000/-లకు ఇన్స్యూర్ చేయుచూ 7-11-57 తేదిన చనిపోయినాడు. సదరు పాలసీమొత్తం ఆసలు వారసదారులలోటి పిటీషనర్లకు చెందవలసినట్లుగా కోరుచూ పై కోర్టువారి యెదుట Succenion Certificate నిమిత్తము దరఖాస్తు దాఖలు చేసుకొని చేయనున్నారు. యిందునుగురించి యెవరికైనా ఆక్షేపణలున్న యెడల పై కోర్టువారి యెదుట 9-10-58 తేది పగలు 11 గం॥కు హాజరై తెల్పుకొనేది.

—కె. వి. రమణారెడ్డి - అడ్వకేట్.

మార్కాపురం డి॥ ము॥ కోర్టులో

S. C. No. 49 of 58

బత్తు చిన్న చెంచుసుబ్బయ్య —వాది.

కాళంరాజు వెంకటాద్రియ్య వగయిరాలు —ప్రతివాదులు.

1వ ప్రతివాదికి తెలియచేయునది యేమనగా: 30-4-55 తేదీన నీవు ఈ నెంబరు 2.వ ప్రతివాది టంగుటూరు సుబ్బరాయుడికివ్రాసిఇచ్చిన ప్రొనోటును 16-9-57 తేదీన ఈ నెంబరు వాది 2.వ ప్రతివాదివల్ల order పొంది సదరు నోటునుబట్టి వాది నీపైన రు. 127-6-0 లకు ఈ నెంబరు దావాను చేసినందున ఆక్షేపణ తెల్పుకొను నిమిత్తము 25-9-1958 తేదికి వాయిదా వేయబడినది. ఆక్షేపణలున్న ఆనాడు పై కోర్టులో తెలుపుకునేది.

—యస్. సుబ్రహ్మణ్యం,
వాది అడ్వకేటు, మార్కాపురం.



'మూగదానినిగా నటించాలనివుంది'

—నాట్యతార పద్మిని

అమెరికా రేడియో తమిళ విభాగంలో నాట్యతార పద్మినిని ఆ రేడియో ప్రతినిధి శ్రోతలకు పరిచయంచేశాను. ప్రశ్నోత్తరాల రూపంలో జరిగిన వారి యింటర్వ్యూలో పద్మిని వెలిబుచ్చిన కొన్ని ముఖ్యాభిప్రాయాలను యిచ్చట యిస్తున్నాము —

ఉత్తమనటనకు నాట్యందోహదకారి

భరతనాట్యం ఒక్క టే గాక, ఏరకం నాట్యమైనా నటనలో రాణించడానికి అధికంగా తోడ్పడుతుంది. డైరెక్టరుకు కావలసినదేమిటో నూటింగా గ్రాహ్యం చేసుకోగలుగుతాము, పాత్రలను రసస్ఫోరకంగా పోషించే టందుకూ నాట్యం ఎంతో దోహదమిస్తుంది.

మూగపిల్లగా నటించాలనివున్నదట!

మూగపిల్లగా నటించాలని తన కోరిక పద్మిని వెలిబుచ్చింది. ఆ అవకాశం కొరకు ఎదురుచూస్తున్నానన్నది ఆమె.

హాలివుడ్ చిత్రాలు: అభిమాన నటీనటులు

హాలివుడ్ చిత్రాలలో నటన పెండలగు అనేకవిషయాలు తెలుసుకోవలసినవి వున్నవని ఆ నటులలో గ్రెగరీపెక్, నటీమణులలో అవాగార్డనర్ తన అభిమానులని పద్మిని చెప్పింది. వెరాఎలెన్ నృత్యాలు తనను వుత్తేజ పరుస్తాయనిగూడా ఆమెఅన్నది.

అభిమాన తమిళనటుడు

తన పాత్రను అర్థంచేసుకొని సరిగ్గా నటించగల తమిళనటుడు శివాజీ గణేశనని, అతనంటే తనకు చాలా యిష్టమని పద్మిని చెప్పింది.

పెళ్లినిగూర్చి ఆలోచించే టైమేలేదట!

"నా పెళ్లి విషయమై నేనింతవరకూ ఆలోచించలేదు. ఆలోచించే టైమూ లేదు" అన్నది పద్మిని నవ్వుతూ. అయితే అవ్వకాశమునుబట్టి తనకు మూడుమర్లు పడుతాయని ఆమె అంగీకరించింది.

పాకశాస్త్ర ప్రయోగాలు

నాట్యకళలో ప్రావీణ్యం సంపాదించిన పద్మిని, పాకకళలోగూడా కరిసీదవుతున్నదట. "ప్రతి ఆదివారం మా యింట్లో పాకశాస్త్ర ప్రయోగాలు చేస్తుంటాము. నేనిష్టపడిష్టపడే వంట నేర్చుకుంటున్నాను. ఒకమోస్తరుగా చెయ్యగలనుకూడా" అంటుంది పద్మిని.

ఆవకాయంటే ప్రీతి!

పదార్థాలఅభిరుచుల్లో పద్మినిలో తమిళ-తెలుగుకలయిక మిశ్రమంగావున్నది. ఆమెకు ఆవకాయన్నా, అవియల్ అన్నాప్రీతట.

నృత్యానుకూల సమన్వితమైన వర్ణచిత్రం ఒకటి నిర్మించాలని, ప్రపంచపర్యటన చేయాలని, పాఠశాలనిర్మించాలనే అభిలాషలున్నాయని పద్మిని వెలిబుచ్చింది. కొన్ని హాలువుడ్ హిందీ చిత్రాలలో నటించానన్నది.

*

నరసూ అస్తమయం

'కాఫీకింగ్' గా మద్రాసు ఆంధ్రులలో పేరెన్నికగన్న వి. యల్. నరసు, చిత్రసీమలోగూడా గణనకెక్కిన వ్యక్తియని చెప్పవచ్చు. "నరసూకాఫీ" నుండి "నరసుఫిల్టరు"కు మారిన ఆరవైమూడేళ్ళ నరసు గత 16 తేది మరణించారు. ఎన్నో తమిళ, తెలుగుచిత్రాలను నిర్మించడమేగాక, స్వంత స్టూడియోను నెలకొల్పుకొని, హిందీ రంగంలోగూడా నుండడుగు వేస్తుండిన చిత్ర నిర్మాత శ్రీ నరసు. శ్రీ వి. రావు గారి "కాసిల్దారు" నరసు కొన్ని పరిధుల తెలుగు చిత్రమని జ్ఞాపకం. నరసు మరణానికి మా సానుభూతి తెలియజేస్తున్నాము.

*

వహీదా అభిరుచులు

తిప్పెట్ల నృత్యంతో తారాపథాన్నందుకున్న వహీదా తన అభిరుచులనుగూర్చి "ఫిల్మ్‌ఫేర్" పత్రికలో ఒక వ్యాసం ప్రచురించింది. అంతేకాక్రొత్తగా తమ అభిప్రాయాలను పాఠకుల ముందుంచగల శక్తి మన తారలలో ఎంతమందికున్నదనే సందేహమున్నా, ఆ పత్రికరిపోర్టర్ల పుణ్యమాలంటూ అందరూ చదువుతారు.

మునిసిపల్ కమీషనరు కూతురుగా నిక్కచ్చి బంగళాలో, శృంగారమైనతోటలో వుండుటకు అలవాటుబడ్డ వహీదా బొంబాయిలోని ఒకేయింటిలో వేలకొద్ది కుటుంబాలుండేపద్ధతి గిట్టుబాటవడంలో ఆశ్చర్యంలేదు. నాగపట్నంలో బాల్యమంతా గడచిన వహీదాకు సముద్రఘోషంటే మక్కువట. విషసర్పాలనుచూచినా, క్రూరమృగాలను చూచినా ఆమెకు భయంలేదు. దయ్యాల కొంపలనుకోసేవి ఈమెకు పరిశాంతినిలయాలట. భగవంతుణ్ణి నమ్ముకుంటే ఏ ఆపదా రాదని యీమె మూఢవిశ్వాసం. మతమన్నా, పూర్వపద్ధతులన్నా యీమె కెంతో ప్రీతి. బొంబాయి చిత్రసీమకు వెళ్ళేముందు కళ్యాణ్ వద్దవున్న దర్గాలో ఒకవారంరోజులు కఠిన నియమాలతో ప్రార్థనలు జరిపిందట. స్త్రీ శ్వాసకి అవసరమైనంత మస్తాబుతో యీమె అభిమానిస్తుందట. నగలంటే అంతప్రీతిలేదని, ముత్యాల వుంగరాలు తనకు యిష్టమని ఆమె అంటుంది. వీణావాదం ఆమెను పరవశం చేస్తుందట. ఇవన్నీయుండే అభిమానం చెప్పబుద్ధికాదు. కలసుకున్నప్పుడు యిటువిషయంగాని, వృత్తివిషయంగాని ప్రస్తావించకుండా, కులాసాగా కబుర్లుచేప్పే నిష్కపటురాలైన మిత్రులంటే ఈ మిస్ ఆభిమానమట. ఇవీ వహీదారహస్యాలు అభిరుచులు.

ఆంధ్రజాతి—హాస్యబ్రహ్మ

(10వ పేజీ తరువాయి)

తగింది. క్యాసకాడా ఆత్మవిచారము.

క్యాసకాడా గేయాలను అన్నిటిని ఆ మాటలతోనే సభాముఖంలో రసభరితంగావ్రాసి రాణకెక్కారు.

ఆయన ఆగస్టు 28 తేది అర్ధరాత్రివేళ ఇహలోకయాత్ర చాలించారు.

ఆ హాస్యబ్రహ్మ ఆస్తమించాడని, మించ పడటం, ఆయనకు అపచారం చేయటమే.

మనకు హాస్యదృష్టిపోగానే అలవడకపోవన్న మాట!

అంచేత హాస్యబ్రహ్మకు మనం హాస్యాభ్యంతో జేకేలర్పిద్దాము.

భూములు—ఇండ్లు వేలం

★

గూడూరు డి॥ ము॥ కోర్టులో

O. S. 1869 of 51 (Madras S. C. Court)
E. P. No. 3 of 58

N. వాకాయణశెట్టి - A. C. రాఘవులు శెట్టి అండ్ కో., —వాద్లు - D. H. R. చింతా కాళప్ప వగైరాలు

—ప్రతివాదులు - J. D. S.

పై పెండ్రు డిక్రీ బాకీకిగాను యీ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తులు అనగా ప్రతివాదికి మాక్కు ఖుక్తము కలిగినటువంటివి 22—9—58 తేదీన పై కోర్టు ఆవరణములో పగలు 10 గంటల నుండి సా॥ 5 గంటల వరకు యీయబడును.

— షెడ్యూలు —

1 నెల్లూరు డిస్ట్రిక్టు ఇలాకా గూడూరుపేట పబ్లిరిజిస్ట్రారులో చేరిన వుచ్చూరు గ్రామంలో 1.వ ప్రతివాదికి మాక్కు అనుభవములో స్థిరాస్తి వివరము:-

(1) కోరుపట్టుకు హద్దులు:- [తూ] పడ్డి పాళెందేవ [ద] కోరుపట్టుపంటకాల్వ [ఉ] కోరుపట్టువడిమకాల్వ [ప] పంటకాల్వ. ఈ హద్దులలోని యు 7—20 ట్లు మాగాణిభూమిలో 1.వ ప్రతివాదికి సమిష్టిన మాక్కు 4.వభాగం యు 1—80 ట్లు మా గా ణి. పర్యాయపాట రూ. 850/- లు.

(2) కాకిపట్టుకు హద్దులు:- [తూ] అర్కాట గోవిందరెడ్డి, అణంగి నన్నయ్యవగైరాలభూమి [ద] కాకిపట్టు పంటకాల్వ, బట్టా అల్లాస్వామి వగైరాల భూమి [ప] బట్టా అల్లాస్వామి - పున్నకాయల సుబ్బమ్మవగైరాలభూమి [వు] పక్కిపట్టుకాల్వ. ఈ హద్దులలోని యు 3—60 సెంట్లలో సమిష్టిన 1.వ ప్రతివాదికి మాక్కు గల 1/3 భాగం యు 0—90 ట్లు. పర్యాయపాట రూ. 700/- లు.

(3) పాలమానికాగేణుకు హద్దులు:-[తూ] వందవాశి సుబ్బారెడ్డి వగైరాల భూమి [ద] బట్టా అల్లాస్వామి, పున్నకాయల సుబ్బమ్మ వగైరాల భూమి [ప] నీలికొట్టి దొవగినమ [వు] వెంగం గంగయ్య వగైరాలభూమి. ఈ హద్దులలోని యు 1—20 ట్లలో ప్రతివాదికి సమిష్టిన 1/2 భాగం యు 0—30 ట్లు. పర్యాయపాట రూ. 200/- లు.

(4) చెర్కుపట్టుకు హద్దులు:- [తూ] వందవాశి సుబ్బారెడ్డివగైరాలభూమి [ద] చెర్కుపట్టుకాల్వ [ప] కోటు వెంకట్రెడ్డి వగైరాలభూమి [వు] కాకిపట్టుకాల్వ. ఈహద్దులలోని యు 1—20 ట్లలో సమిష్టిన ప్రతివాదికి మాక్కు గల యు 0—30 ట్లు. పర్యాయపాట రూ. 200/- లు.

(5) పల్లాకులనట్టుకు హద్దులు:- [తూ] సుబ్బరామన్నం [ద] కేసరి అరుణాచల్ల వుపజీయంపట్టు [ప] పల్లాకులనట్టు కాల్వ [వు] వందవాశి సుబ్బారెడ్డి వగైరాలభూమి. యీ హద్దులలోని యు 0—60 ట్లలో 1.వ ప్రతివాదికి మాక్కుగల సమిష్టిన 1/2 భాగం మాక్కు యు 0—15 ట్లు. పర్యాయపాట రూ. 120/- లు.

(6) నడిగుంట కట్టకిందకు కుప్పలమిట్టవట్టు ఆనం భూమికి హద్దులు:- [తూ] వేదవాశి సుబ్బారెడ్డివగైరాలభూమి [ద] కుప్పలమిట్ట కాల్వ - పాలేటమ్మమిట్ట [ప] పంటకాల్వ [వు] చెర్కుపట్టుకాల్వ, కం. తిరువెంకటాచార్యులు - యజమాన్యం, శ్రీ కేశవస్వామి అర్చకమాన్యం. యీ హద్దులలోని యు 4—50 ట్లలో ప్రతివాదికి సమిష్టిన 1/2 భాగం యు 1—12 సెంట్లు. పర్యాయపాట రూ. 850/- లు.

(7) చింతపట్టుకు హద్దులు:- [తూ] పిల్లమాన్యం [ద] కేశవస్వామి అర్చకమాన్యం [ప] పాలమానికాగేణపట్టు పంటకాల్వ [వు] వెల్లి పాపాచాయుడు వగైరాలభూమి. యీ హద్దులలోని యు 1—2 ట్లలో సమిష్టిన 1.వ ప్రతివాదికి యు 0—30 ట్లు. పర్యాయపాట రూ. 200/- లు.

(8) కేసరి అరుణాచల్ల పట్టుకు హద్దులు:- [తూ] కోటు వెంకట్రిస్టారెడ్డివగైరాలభూమి [ద] వుప్పూరు వెంకట్రామయ్యవగైరాలభూమి [వు] చింతవాశ్య కా॥ పల్లాకులపట్టు భూమి [ప] వెల్లి గంగయ్యభూమి. ఈ హద్దులలో యు 0—60 ట్లలో 1.వ ప్రతివాదికి మాక్కుగల యు 0—15 ట్లు. పర్యాయపాట రూ. 100/- లు.

(9) యడవలపట్టు సర్వే 8 4/1 ది విస్తీర్ణం యు 0—45 ట్లు, పల్లాకులపట్టు సర్వే 128/2 ది యు 1—20 ట్లు, కుమ్మరిగుంటకాగేలం వెంబడి సర్వే 136/2 ది యు 0—84 ట్లు. మా గా ణి హద్దులు:- యు 2—49 ట్లు. పర్యాయపాట రూ. 1900/- లు.

(10) యిందలకాలవ వెంబడి మజరా:

సర్వే నె	203/9 ది,	యు 0—12 ట్లు
	203/4	0—32
	207/2	0—11
గొల్లలతోట సర్వే	206/2.2 ది	యు 0—11 ట్లు
,,	6	0—24
,,	4	0—08
,,	5	0—08
,,	7	0—33
,,	8	0—12
,,	13	0—15
,,	211.2	0—50
యాడ్లకాలవవెంబడి	203/5	0—07
,,	6	0—09
,,	8	0—14

—తోట హద్దులు:- యు 2—46 ట్లు

పర్యాయపాట రూ. 1100/- లు.

(11) టిటో గ్రామములో 1.వ ప్రతివాదికి మాక్కుఅనుభవంగల ఇంటికి హద్దులు:- [తూ] చింతా సామయ్యయిల్లు [ద] సందుపిది [ప] చాక్ల పుల్లాము వల్లవాదుయిల్లు [వు] రాజపేట. యీ హద్దులలోని [తూ - ప] 12 గజముల భూమి [ఈ - ద] 30 గజముల నివేశములోని రెండేసి మూలముల పూరియిండ్లు రెండున్నూ, అందుకు అమర్చియుండు తిల్వాణా, ద్వారబంధములు, కిటికీలు, అరమరలు, పైకొప్పసామాన్లు, కిందిస్థలముతో సహా మొత్తము

పర్యాయపాట రూ. 600/- లు.

మామిడిపూడి దశరథరామయ్య.

డిక్రీహోల్డరు తరఫు అడ్వకేటు.

THE CANARA BANKING CORPORATION LIMITED.
కెనరా బ్యాంకింగ్ కార్పొరేషన్ లిమిటెడ్
వారితో బ్యాంకీ వ్యాపారముచేయుటకు అన్నివేళలా మంచివేళలే.
పంతో పనూర్వకముగా మీ సేవకేయు బ్యాంకుకు యీనాడేరండి. రు. 5/- లేక 10/- ల ప్రారంభ డిపాజిటుతో మీఖాతా కాను ప్రారంభించమని మన్నించగలరు.
ఆంధ్రదేశపు బ్రాంచీలు:
నెల్లూరు - కడప - సికింద్రాబాదు - హైదరాబాదు - ఆదోని - రాయదుర్గం - చిత్తూరు - పొద్దుటూరు.
స్థాపితము: 1906. హెడ్డాఫీసు: ఉడిపి, సౌత్ ఇండియా.

Tender Notice

Sealed tenders are invited from recognised contractors to reach the undersigned on or before 3 P. M. on 25th day of September 1958 for the transport of seeds, Manures and other commodities in Nellore District for the period from 1-10-58 to 30-9-59.

2. Tender forms and conditions can be had from the Dt., Agricultural officer Nellore on any working day between 10-30 A M to 5 P. M. on presentation of a chalan for Rs. 2—00 remitted under XXIX Agriculture and Miscellaneous receipts" and a chalan for 0—04 Nps. remitted under XIII other taxes and duties, sales tax.

3. For the further particulars enquire at the office of the District Agricultural officer Nellore or Agricultural Demonstrator, Nellore.

—G. SATYANARAYANA RAO,
Dt. Agricultural Officer, Nellore.
Nellore, 8-9-58.

టెండరు నోటీసు

నెల్లూరుజిల్లా, కోవూరుతాలూకా వూటూరు గ్రామంలో వెలసియున్న శ్రీ సాగరేశ్వర స్వామివారి దేవస్థానమునకు కళ్యాణ మంటపము కట్టుటకుగాను సీల్డు టెండర్సు 26–9–58 తేది సా॥ 3 గం॥ వరకు తీసుకొనబడును. సదరు టెండర్లను ఆరోజున సా॥ 5 గంటలకు దేవస్థానములో తెరువబడును. టెండర్సు ఈయదలచినవారు 10% ధరావత్తు చెల్లించి టెండరు పెట్టవలయును. ఎస్టిమేటును చూడదలచినవారు మేనేజింగుట్రస్టీవద్ద చూడవచ్చును. మిగత పూర్తివివరములు దేవస్థానం ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

కాంట్రాక్టు మొత్తం రూ. 1700/- లు.
—శ్యామల సుబ్బారెడ్డి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

నిసాదాలతో తృప్తిజెందక కార్యసాధనకు పూనుకోవాలె

యువజనోత్సవాలలో శ్రీ జగ్గయ్య ఉద్బాటన

నెల్లూరు పట్టణయువజనోత్సవములు 7 రేవ బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంతో విజయవంతంగా ముగిసినవి. ఈ సందర్భంలో ఆర్. యస్. ఆర్. మున్సిపల్ హైస్కూలులో జరిగిన గొప్ప బహిరంగసభలో సుప్రసిద్ధ సినిమానటుడు శ్రీ కె. జగ్గయ్య బహుమతులు పంచారు. శ్రీ యల్. వి. కృష్ణారెడ్డి ఆహ్వానితులకు స్వాగతంచెప్పారు. శ్రీ గండికోట వెంకటేశ్వర్లు పాటీసభకు అధ్యక్షత వహించారు. సభలో శ్రీ జగ్గయ్య ఉపన్యసిస్తూ, సంఘంలో నేడు రానవస్తున్న మార్పులను గుర్తుకుదెచ్చి యీ పరిణామము ప్రశాంతంగా జరిగిపోవుటకు యువకులు కృషి చేయాలనీ, వారు నిసాదాలతో తృప్తిజెందక కార్యసాధనకు పూనుకోవలెననీ, వుద్బోధించారు. యువజనులకు నేర్పబడే విద్య సమగ్రమైనదిగా వుండాలన్నారు.

సభ ప్రారంభించుటకు ముందు కుమారి వాసంతి, పద్మప్రియ, పి. రాధ మనోజ్ఞమైన నృత్యప్రదర్శనములు యిచ్చారు.

వ్యాస, గేయ, కథానిక రచనలు, చిత్రలేఖనంలో పి. ఆదిలక్ష్మి, ఇ. పద్మావతి, పి. ఇందిర, వాసంతి, పి. సంధ్య లు ముఖ్యంగా యువతులే ప్రథమబహుమతులు పొందడం విశేషం. స్పోర్ట్సు చాంపియన్‌షిప్పును బి. యిందిరసేన అనుయువతి పొందడం గమనార్హం. వక్తృత్వం, సంగీతం, విచిత్రవేషధారణ, ఏకపాత్రాభినయంలో యువకులు ప్రథమబహుమతులు పొందారు.

యువజనోత్సవాలు జయప్రదంగా నిర్వహింపబడుటకు విరాళములిచ్చిన పురప్రముఖులకు, మున్సిపల్ చేర్మన్, కమిషనర్లకు, నెల్లూరు హోటల్ ప్రొప్రయిటర్సు సంఘంవారికి, తదితరులకు యువజనోత్సవ సంఘంవారు కృతజ్ఞత ప్రకటించారు. —మా.వి.

వర్ధమానసమాజము : విరాళముల వివరం

నెల్లూరు వర్ధమాన సమాజము సహాయార్థము 6–7–59 తేదిన జరిగిన "గాన, ఇంద్రజాల" ప్రదర్శన సందర్భమున విరాళములిచ్చిన, వాగ్దానములుచేసిన దాతలు, విరాళముల వివరం దిగువయిస్తున్నాము:

శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డి (సమాజం అధ్యక్షులు)–రు. 500/-; శ్రీ నాగారెడ్డి రామరెడ్డి – రు. 116/-; శ్రీ కోడూరు వెంకటరమణారెడ్డి (రామన్నపాలెం) – రు. 116/-; శ్రీ రేబాల హరిప్రసాదరెడ్డి. రు. 116/-; శ్రీ విరువూరు శ్రీనివాసులురెడ్డి – రు. 116/-; శ్రీ మారంరెడ్డి గంగారెడ్డి (గండవరం) – రు. 116/-; శ్రీ దువ్వూరు వేణుగోపాలరెడ్డి- రు.100/-; శ్రీమతి దువ్వూరు పద్మావతమ్మ- రు. 100/-; శ్రీ కోడూరు శ్రీనివాసులురెడ్డి- రు. 116/-; శ్రీ పొన్నలూరు పట్టాభిరామిరెడ్డి (కోడూరు) - రు.116/-; చింతలపల్లి వెంకటకృష్ణారెడ్డి (వెంకల్లి) రు. 116/-; శ్రీ పసుపులేటి సిద్దయ్యనాయుడు – రు. 116/-; శ్రీ పూడి వీరరాఘవయ్య – రు. 116/-; శ్రీ చలంచర్ల రాఘవరెడ్డి – రు. 116/-; మేనకూరు వెంకటరమణారెడ్డి (నెల్లూరు) – రు. 100/-; శ్రీ రావూరు సుబ్బారెడ్డి – రు. 100/-; కోడూరు శ్రీ రంగారెడ్డి (పెద్మారెడ్డిపాలెం) – రు. 58/- శ్రీ పాశ్చిరెడ్డి సేతురామరెడ్డి (అల్లీపురం) రు. 50/-; శ్రీ గూడూరు వెంకటరామరెడ్డి (చిన్న చెరుకూరు) – రు. 50/-; శ్రీ వన్నపరెడ్డి కృష్ణారెడ్డి రు. 50/-; శ్రీ గుండాల వెంకటరమణారెడ్డి (నెల్లూరు) రు. 58/-; శ్రీ బుర్లా రంగారెడ్డి – రు. 116/-; శ్రీ బుర్లా శ్రీనివాసులురెడ్డి- రు. 116/-; శ్రీ మందిపాటి రమణారెడ్డి- రు. 58/-; శ్రీ మాగుంట లక్ష్మీనారాయణరెడ్డి – రు. 58/- లు.

పై విరాళములలో యింకను రు. 848/లు మొత్తము వసూలు కావలసియున్నది.

సహృదయులైనదాతలు వర్ధమాన సమాజమునకు విరాళములిచ్చి తోడ్పడవలసినదిగా విజ్ఞప్తి చేయుచున్నాము.

పి. వి. రమణారెడ్డి,
కార్యదర్శి

లఘు విమర్శలు

(3-వ పేజీ తరువాయి)

యదంలేదు. స్వేచ్ఛగా జీవించడానికి అవకాశంలేని, యీ రాక్షస కమ్యూనిజంకంటే, ఒకపూట పస్తువుండవలసివచ్చినా స్వేచ్ఛాస్వాతంత్ర్యాలకు ప్రాధాన్యంగల ప్రజాస్వామ్యం లక్షరెట్లుమేలు! కమ్యూనిజం భయంకర స్వరూపాన్ని ప్రజలు గుర్తింతురుగాక!

★

రాష్ట్రపతి ఆదర్శం

రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ తన జీతాన్ని యింకా తగ్గించుకొని, దేశంలోని వున్నత పదవులలో వున్నవారికి ఆదర్శాన్ని నెలకొల్పారు. వారి నెలసరిజీతం పదివేలైతే, ప్రస్తుతంవారు 2500 రూపాయలే పుచ్చుకొనుటకు నిర్ణయించడం అభినుతించదగిన విషయం. జీతం తగ్గించుకోవడమేగాదు విందులు వినోదాలకు నెలకు అనుమతింపబడిన రెండువేల రూపాయలను మొదటినుండి వారు ముట్టుకోవడం లేదట. తన స్వంతజాబులకు, టెలిఫోను సంభాషణలకుగూడా తన స్వంతడబ్బే ఖర్చుపెట్టుకుంటారట రాష్ట్రపతి.

రాష్ట్రపతి యీ మహోన్నతాదర్శాన్ని గవర్నర్లు, మంత్రులు అనుసరిస్తే యిండియాలో ప్రజాస్వామికం మాటువూలుగా, ఆరుకాయలుగా శోభిస్తుంది.

★

వృద్ధ నాయకులు

మన అగ్రనాయకులందరూ డెబ్బయ్యవపడిలో పడినారని తెలిసినపుడు దిగులు కలుగుతుంది.

ఉపరాష్ట్రపతి డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణన్ 5 తేది 70వ జన్మదినోత్సవాన్ని జరుపుకున్నారు, పండిత్ నెహ్రూ చిన్న మొన్ననే 71వ సంవత్సరములో ప్రవేశించారు. ప్రధాని నెహ్రూ 70లో ప్రవేశించనున్నారు. ఇక రాష్ట్రపతి పెద్దరికం తెలిసినదే.

ప్రజా హృదయాధినేతలైన యీ మహానాయకులకు శతాయువు ప్రసాదించవలసి భగవంతుని ప్రార్థిస్తాం.

★

అధికార్ల అవినీతి

నాగార్జునసాగరం ప్రాజెక్టులో, పునాదుల త్రవ్వక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఒక కంట్రాక్టరుకు, యివ్వవలసిన దానికంటే 80 వేల రూపాయలు అధికంగా చెల్లించారట. కారకులైన అధికారిని వుద్యోగంనుండి తొలగించి, విచారణ జరిపిస్తున్నది ప్రభుత్వం.

ఇలాంటి లోపాలకు కేవలం ప్రభుత్వాన్ని నిందించడం న్యాయంగా వుండదు. ప్రజలలో, ప్రభుత్వాధికార్లలో నీతిలేనపుడు ప్రభుత్వం ఏమిచేస్తుంది? ప్రజలలో నైతికస్థాయి పెంపొంది వారి సహకారం లభించనిదే ప్రభుత్వ దేశాభివృద్ధికృషి పూర్తిగా విజయవంతం కాలేదు. బుద్ధిమంతులైనవారు యీ ప్రభోధానికి పూనుకోవడం అవసరం.

★

పోలీస్ సమర్థత

దేశంలోకంతా ఆంధ్రప్రదేశ్ పోలీస్ అతి సమర్థవంతమైనదిగా పరిగణింపబడుతున్నదని హోంమంత్రి శ్రీ రంగారెడ్డిగారు ప్రకటించారు. కాల్పులు లేకుండా, లాఠీ ప్రయోగాలు జరపకుండా శాంతిభద్రతలు కాపాడటమే మన పోలీస్ సమర్థతకు ప్రత్యక్ష తార్కాణమని మంత్రిగారు పేర్కొన్నారు. ఇది సంతోషించదగిందే.

మన పోలీసే సమర్థవంతమైతే యిక యితర రాష్ట్రాల పరిస్థితి ఎంత అధ్వాన్నంగావుందా అని వూహించుకుంటే విచారం కలుగకపోదు.

పంచాంగం

నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి

మహాలయపక్షములు

సెప్టెంబరు 28 తేదిమొదలు అక్టోబరు 12 తేదీవరకు పితృపక్షములు ఇందు పితృకార్యములుతప్ప శుభకార్యములు చేయరాదు.

ఉత్తరకార్తె

సెప్టెంబరు 26 తేదీవరకు ఉత్తరకార్తె.

వృష్టి

సెప్టెంబరు 22, 23, 24 తేదీలు జలచంద్రయోగములు.

సెప్టెంబరు తిథులు

20 శని	అష్టమి	రా 12– 4 గం. వ.
21 ఆది	నవమి	రా 10–56 గం. వ.
22 సోమ	దశమి	రా 10–15 గం. వ.
23 మంగళ	ఏకాదశి	రా 10– 5 గం. వ.
24 బుధ	ద్వాదశి	రా 10–23 గం. వ.
25 గురు	త్రయోదశి	రా 11–19 గం. వ.
26 శుక్ర	చతుర్దశి	12–24 గం. వ.

సూ:–సెప్టెంబరు 17 తేదిమొదలు 1959 ఫిబ్రవరి 7 తేదీవరకు వివాహముహూర్తములు లేవు.



కేసరికుటీరం ప్రైవేట్ లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14.

ఆంధ్రప్రదేశ్ కు ఏజంట్లు:-
సీతారామ జనరల్ స్టోర్సు ఏజెన్సీస్
విజయవాడ - సికిందరాబాదు.

పసిరికలు –
– కామెర్లు
భయపడపనిలేదు
★
డాక్టరు సి. రామయ్యంగారు,
రంగనాయకులపేట – నెల్లూరు.

పిఠాపురం శర్మగారి
తేలుమందు (రిజిస్టర్డు)
15 నిమిషములలో గుణము -
24 బిళ్ళల సీసా రూ. 1–50. ఖర్చులువేరు.
తెలుమందు డిపో - తణుకు
పశ్చిమగోదావరిజిల్లా

జమీన్‌రైతు చందా

1 సంవత్సరమునకు	రూ. 10–0–0
6 నెలలకు	5–0–0
విడి ప్రతి	0–3–0

అమెరికాలో నా అనుభవాలు - 4

'ఇండియన్‌హౌస్'గా మారిన చికాగో ఇంటర్నేషనల్ హౌస్

శ్రీ గోగినేని సురేంద్రనాథ్

కాలిఫోర్నియానుండి పొరుగు స్టేట్సు అయిన నెబ్రాస్కా, అయోవా, మిన్నెసోటా, విస్కాన్సిన్‌లకు వెళ్ళాను. అయోవాలో అన్ని రకాల పంటలు పండుతాయి. అయోవాలో డెమోయిన్ పట్టణము చూచినాను. ఇది చాల పురాతన పట్టణంగాను, అపరిశుభ్రంగాను కన్పించినది. నెబ్రాస్కాలో పశుసంపద మెండు. బీఫ్ కాటిల్ యిచ్చట అధికం. నెబ్రాస్కాలో లింకన్, ఒమాహా సిటీలను చూచినాను. మిన్నెసోటా రాష్ట్రం వ్యవసాయ క్షేత్రాలకి ప్రసిద్ధి. మిన్నెసోటాను పదివేల సరస్సులభూమి (the land of ten thousand lakes) అని గర్వంగా పిలుచుకుంటారు. నిజానికి మిన్నెసోటా రాష్ట్రంలో పదివేల సరస్సులకుమించి వున్నాయి. అమెరికాలో చాల ఉత్తరాన వున్నందున నిత్యం చల్లగా వుంటుంది. శీతాకాలంలో -280 డిగ్రీలకు వెళ్ళుతుంది. మిన్నియాపొలిస్, సెంట్ పాల్ అనే రెండు మహాపట్టణాలు కలిసిపోయి వున్నాయి. సెంట్ పాల్, మిన్నెసోటా రాజధాని. మిన్నియాపొలిస్‌లో మిన్నెసోటా యూనివర్శిటీ యున్నది. అమెరికాలోని పేరుగాంచిన విశ్వవిద్యాలయాలలో మిన్నెసోటా ఒకటి. ఇచ్చట 100 మంది భారతీయ విద్యార్థులు, 25 మంది ఆంధ్రవిద్యార్థులు వున్నారు. నా పూర్వ మిత్రులు పరుచూరి రామకృష్ణయ్య, రామినేని అయ్యన్న, యలమంచిలి జనార్ధనరావు ప్రభృతులను కలుసుకొనినాను. ఆంధ్రరాజకీయాలను గురించి ముచ్చటించుకుంటిమి. మిన్నియాపొలిస్‌నుండి, విస్కాన్సిన్ రాష్ట్రంలో మేడిసన్‌కి వెళ్ళినాను. అచ్చట విస్కాన్సిన్ యూనివర్శిటీని చూచినాను. మేడిసన్ టవున్ రెండు సరస్సులమధ్యవుంది. మేడిసన్‌నుండి 'మిల్‌వాకీ' సిటీకి వెళ్లాను. విస్కాన్సిన్ పండ్లతోటలకు ప్రసిద్ధి. మిల్‌వాకీసిటీ 'బీర్'కి ప్రఖ్యాతివహించినట్టిది. మిల్‌వాకీ బీర్ అమెరికాలో మంచి వాడుకలోవున్నది. మిల్‌వాకీసిటీలో చాల సరస్సులు, స్కై-స్క్రేపర్లువున్నవి. 'మిల్‌వాకీ' నుండి ఇల్లినాయిరాష్ట్రానికి, మొత్తంఅమెరికాకి మణిహారము అనదగిన 'చికాగో' నగరానికి వెళ్ళాను.

చికాగో, ది క్వీన్ ఆఫ్ అమెరికా

చికాగోలో, జులై 11 నుండి 31 తేదివరకు చికాగో యూనివర్శిటీకిచెందిన ఇంటర్‌నేషనల్ హౌస్‌లోవున్నాను. విదేశీవిద్యార్థులు అమెరికన్ విద్యార్థులు ఒకరినొకరు అర్థంచేసికొనేందుకు కలసిమెలసి వుండేందుకు వీలయ్యేందుకుగాను, అమెరికన్ కోటీశ్వరుడు రాక్‌ఫెల్లర్ చికాగో యూనివర్శిటీలోను, బర్క్లీలో కాలిఫోర్నియాయూనివర్సిటీలోను, న్యూయార్కులోను, పారిస్‌లోను, ఇంటర్‌నేషనల్ హౌస్‌లను కొన్నిమిలియన్లడాలర్లు ఖర్చుపెట్టి నిర్మించారు. చికాగో ఇంటర్‌నేషనల్ హౌస్‌లో సుమారు 800 మంది నివసించవచ్చును. దానికిఒకలాబీ, నృత్యశాలలు, రెస్టారెంట్, క్లబ్‌రూములు, టెలివిజన్ హౌలు, లాండ్రి, హాస్పిటల్ అన్నీ వసతులువున్నాయి. ఇండియానుండి ఫోర్డుఫౌండేషన్ స్కీముక్రింద గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారిచేత రిక్రూట్ చేయబడివచ్చిన స్టీల్ యింజనీర్లు యిచ్చట చికాగో యింటర్‌నేషనల్ హౌస్‌లోవున్నారు. పిట్స్‌బర్గ్‌లోను, మరి రెండుమూడుదేశాలలో కొంతమంది స్టీల్ ఫ్యాక్టరీలలో ట్రైనింగ్ పొందుతున్నారు. చికాగో యింటర్‌నేషనల్ హౌస్‌లో సుమారు 75 మందివున్నారు. విడిగా మరో 20 మంది వుండివుంటారు అనుకుంటాను. వీరు యిచ్చట వుండి, స్టీల్‌ఫ్యాక్టరీలకు వెళ్ళి శిక్షణపొంది వస్తున్నారు. వారిందరిని, యూనియన్ పబ్లిక్ సర్వీస్‌కమిషన్ రిక్రూట్ చేసినది. ఇండియాలో బి.యస్.సి., మెకానికల్ ఇంజనీరింగ్ మొదలైన డిగ్రీలుపొందివచ్చిన వీరి క్వాలిటీచాలతక్కువగావుంది! వారిలో చాలమంది ఇంటర్‌నేషనల్ హౌస్‌లో నన్ను, నా మిత్రుడు షంషేర్‌రాణాని కలుసుకొన్నారు. వీరిలో చాలమంది ప్రవర్తన, క్వాలిటీచూసి మేము యిరువురము ఆశ్చర్యపడినాము. సెంట్రల్ గవర్నమెంటువారు స్టీల్‌యింజనీర్లను, ఇకముందు అయినా, జాగ్రత్తగా అవసరాన్నిబట్టి, గుంపులుగా పంపకుండా, వారితెలివిని, పరిస్థితులకు తగినట్లు నడచుకొనగల గౌరవమర్యాదలు తెలిసినవారిని యేరి పంపిస్తే, ఇండియాకి చాలమర్యాదగా వుంటుంది. చికాగో ఇంటర్‌నేషనల్ హౌస్‌లో చికాగో యూనివర్సిటీ ఇండియన్ విద్యార్థులనుండి, యితరులనుండి ఈ స్టీల్ ఇంజనీర్లనుగురించి, రకరకాలకథలు వింటూవుంటాము. చికాగో యింటర్‌నేషనల్ హౌస్ ప్రస్తుతము యింటర్‌నేషనల్ నుండి యిండియా హౌస్‌గా మారిపోయిందంటే ఆశ్చర్యములేదు. యిండియా రాజకీయచర్చలకు యిండియాలోమాదిరే వీరిలోమతాలు, ప్రాంతీయతత్వాలు భేదాలు అన్నీవున్నాయి. అమెరికాలో వీరు అందరూ ఒకసంవత్సరము శిక్షణపొందుతారు అనుకుంటాను. వీరిలో, చాలమంది యిచ్చట 8, 9 మాసాలనుండి వున్నా, వారి వేషభాషల్లోను, ఇంగ్లీషు మాట్లాడే ధోరణిలోను, ప్రవర్తనలోను యింతవరకు మార్పురాలేదు. నేటి భారతీయ నాగరికతను మాటికి మాయహాళ్ళు వీరు ప్రతిబింబిస్తున్నారు! ఈస్టీల్ యింజనీర్లు నిజంగా, అమెరికాలో చదువుతున్న ఇండియన్ విద్యార్థులకు చాల ఆశ్చర్యాన్ని, వినోదాన్ని కలిగిస్తున్నారు.

చికాగో యింటర్నేషనల్ హౌస్‌లో యిండియా, నేపాల్ నుండి యిటీవల వచ్చిన "రైతుయువకులు" నన్ను కలుసుకొన్నారు. నెల్లూరుజిల్లా యిందుకూరుపేట నుండి వచ్చిన శ్రీ కె. రామారావుగారు, రాజస్థాన్‌నుండి శ్రీ సింగ్, మరి యిరువురు నేపాల్ రైతుయువకులు కలసి మాట్లాడినారు. వీరు ఫారం యూత్ ఎక్చేంజి ప్రోగ్రాంలోవచ్చి, అమెరికా రైతుల కుటుంబాలలో కలసివుండి, సౌత్ డకోటా, ఇల్లినాయి మున్నగు రాష్ట్రాలలో జరుగుతున్న వ్యవసాయ కార్యకలాపాలనుచూచి, అనుభవం పొందుతున్నారు. రామారావుగారు శ్రీ రంగా, 'జమీన్ రైతు' శుభాకాంక్షలను తెలిపినారు. రామారావుగారు ఆంధ్ర రాజకీయాల భోగట్టానుకూర్చి ముచ్చటించారు. ప్రభుత్వ కార్యకలాపాల్లోను, ఉద్యోగులను సెలక్టుచేయుటలోను, తిరిగి అమెరికాకు యితరదేశాలకు గవర్నమెంట్ తరఫున రిక్రూట్ చేయబడే వ్యక్తుల విషయంలోను, కులతత్వాలు పూర్తిగా కన్పడుతున్నాయి అని చెప్పారు. అదే నిజమైతే, మన ప్రభుత్వానికి మన ప్రజలకు సిగ్గుచేటు అయినటువంటిది వేరొకటి లేదు! రిక్రూట్‌మెంట్స్ విషయంలో 'మెరిట్'ని ప్రధానంగా తీసుకొన్నప్పుడే, దేశం, ప్రజలు ముందుకు వస్తారు. కుల, మత భేదాలతో దేశం సతమతమయినంతకాలం, దేశం ముందుకు సాగటం, అభివృద్ధి పంథాలో నడవటము, చాల కష్టము. గవర్నమెంట్ ఆఫ్ యిండియా శ్రీ రామారావులాంటి చదువుకున్న యువకర్షకులను విదేశాలకు పంపిస్తే మంచిదే. మన ప్రభుత్వాలు అంతటితో తమ బాధ్యత తీరిపోయిందని భావించక, స్టీల్ యింజనీర్స్‌ని యిండియాలోని స్టీల్‌ఫ్యాక్టరీల నిర్మాణములో ఉపయోగించుకొన్నట్లే, వీరిని కూడా, మన నేషనల్ ఎక్స్‌టెన్షన్ సర్వీసులోగాని, కమ్యూనిటీ ప్రాజెక్టులలోగాని, సోషల్ వెల్ఫేర్ బోర్డుల ఆధ్వర్యాన నడచే కార్యక్రమాలలోగాని, ఉద్యోగాలిచ్చి పశ్చిమ దేశాలలో వీరుపొందిన ట్రైనింగ్‌ని, అనుభవాన్ని సక్రమంగా, సకాలములో సద్వినియోగము చేసుకొంటే, దేశానికి చాల మంచిది. వీరిమీద ఖర్చుపెట్టిన డబ్బుకూడ వృధాకాకుండా వుంటుంది. విదేశాలలో తిరిగి, అనేక విషయాలు చూచి, నేర్చుకున్న వీరికి, విలేజి డెవలప్‌మెంటు ప్రోగ్రాంలలో; కమ్యూనిటి లీడర్స్ కేడర్‌లో చేర్చితే, వారు బాగా వుపయోగపడగలరని, నా అభిప్రాయము. (సశేషం)

విద్యార్థి యువజన శిక్షణ శిబిరాలు

నెల్లూరుజిల్లా భారతసేవక్ సమాజ్ కన్వీనరు శ్రీ రావిపాటి మహానందగారి ప్రకటన—

దసరా శెలవులలో, అనగా అక్టోబరు 11 నుండి 23 తేది వరకు విద్యార్థి యువజన శిక్షణ శిబిరము దర్శితాలూకా దొనకొండలోను; బాలికల శిబిరము నెల్లూరుతాలూకా ముత్తుకూరులో; స్థానిక విద్యార్థుల శిబిరము కోవూరు తాలూకా విడవలూరులో జరుగును. ఉచిత భోజన వసతులు, రాకపోక చార్జీలు యివ్వబడును. విద్యార్థులు 15 సంవత్సరాలకు పైబడినవారుగా వుండవలెను. శ్రమదానం చేయవలసి వుండును. పూర్తి చిరునామా, క్లాసు, స్కూలు, వయస్సు వివరాలతో దరఖాస్తులు నాపేర కురుచేయుకు పంపుకో వచ్చును.

శ్రీమద్రామాయణము

(2-వ పేజీ తరువాయి)

మాపన్నమైనది. నా బాణములు నీ కోటను, నీ పురమును, నీ సమస్త పరివారమును రూపుమాపఁగలవు. నా వాఁడి యమ్ములు నీ దేహమును చీల్చఁగలవు," అని నా మాటలుగా చెప్పుము. పొండు," అని రాముఁడానతీయఁగా శుకసారణులు రాముడు ధర్మబుద్ధిని మెచ్చుకొని "అట్లే మా రాజుకు చెప్పెదము" అని నుడివి రఘునందనునకు "జయము గాక" అని అభినందించి లంకాపురమునకు మరలి పోయిరి. (సశేషము.)

అన్నిరకాల పుస్తకాలు, పత్రికలకు
జనతా బుక్ స్టాల్
బస్టాండ్
గూడూరు - నెల్లూరు

★ బొల్లి ★
సమస్త చర్మ వ్యాధులు
కుష్ఠు, స్పర్శజ్ఞానములేని మచ్చలు, సెగ, సవాయి మొదలగు సుఖవ్యాధులు, ఇంద్రియ స్ఖలనము, స్వప్నదోషము, స్త్రీల బహిష్టుదోషములు, మూర్ఛ, మూలశంఖ, అజీర్ణము, మొండివ్రణములు మొదలగు సమస్తవ్యాధులకు అమోఘమైన చికిత్స. 1920 లో స్థాపింపబడి 38 సం||లు నుండి ఏకధాటిగా సేవచేయుచున్న ఏకైక కంపెనీ రెడ్డి అండ్ కో., యని తెలుసుకోండి. ఇతర నకిలీ కంపెనీలను చూచి మోసపోకండి. మా ఔషధములసేవించి శాశ్వత ఆరోగ్యమును బడయండి. మీ ప్రాణముతో చెలగాటమాడకండి. నేడే మా క్యాటలాగు కొరకు వ్రాసి తెప్పించుకోండి. - క్యాటలాగు - సలహా ఉచితం.
రెడ్డి అండ్ కో., (రిజిస్టర్డు)
గోపాలపురం
తూర్పు గోదావరిజిల్లా - ఆంధ్రప్రదేశ్
బ్రాంచిఆఫీస్ : కాపువీధి - నెల్లూరు.

సంతృప్తిని సౌందర్యాన్నీ
రెంటినీ ఇవ్వగలరు



గుండాల వెంకటసుబ్బారెడ్డి అండ్ సన్సు
నగల వర్తకులు
చిన్నబజారు — నెల్లూరు



★★ పల్లెలు ★★

(1-వ పేజీ తరువాయి)

ఆలో పెద్దదైన చంద్రశేఖరపురంలో జిల్లా బోర్డువారి క్రొత్త మాధ్యమిక పాఠశాలను, జిల్లాబోర్డు మాజీ అధ్యక్షుడు, శాసనసభ్యులైన శ్రీ నలమోతు చెంచురామానాయుడుగారి అధ్యక్షతన, 12 తేది, మండల నాయకులు శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి గారిచే ప్రారంభోత్సవం జరుపబడింది. విద్య లేనిదే అభివృద్ధి లేదని, కావున యీ సీమల అభివృద్ధికి పాటుబడవలసిందిగా యిరువురు నాయకులు పురోద్బోధించారు. పాఠశాల స్థాపనలో శ్రీ డాక్టరు రామచంద్రుని కృష్ణమూర్తి గారి కృషి ప్రశంసనీయం. —కె. వీరరాఘవయ్య

* * *

ఆత్మకూరు వీడ్కోలు

బదిలీఅయిన హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ నందరేశంగారికి టౌనుహాలు కళాసమితి వీడ్కోలు సన్మానం చేసింది. పట్టణ పంచాయితీ ప్రెసిడెంటు శ్రీ శంకరయ్యగారు అధ్యక్షత వహించారు. డాక్టరు లక్ష్మీనరసారెడ్డిగారు ప్రసంగిస్తూ, స్కూలు అభివృద్ధికి ఎంతగానో కృషిచేసిన నందరేశంగారిని అభినందిస్తూ, అలాంటివారు వీడిపోవడం విచారకరమన్నారు. నందరేశంగారు కృతజ్ఞత వెల్లడించారు. సమితి కార్యదర్శి మహేశ్వరరావుగారు ధన్యవాదాలర్పించారు. తేనేటి విందుతో కార్యక్రమం ముగిసింది.

—టి. ఆర్. గోపాల్

* * *

కారిపాక ప్రాథమికోన్నత పాఠశాల

చెంగల్పట్టుజిల్లా పొన్నేరితాలూకా కారిపాకగ్రామంలోని బోర్డు ప్రాథమిక పాఠశాల, యీ నెల 1 తేది ప్రాథమికోన్నత పాఠశాలగా మార్చబడింది. వచ్చేసంవత్సరం ఏప్రిల్ నెలలో/పటాస్కరు తీర్పుప్రకారం జరిగే గ్రామాల బదిలీలో కారిపాక గ్రామం మద్రాసురాష్ట్రంనుండి, ఆంధ్రప్రదేశ్‌లో చేర్చబడగలదు.

దాని ప్రారంభోత్సవసభకు పొన్నేరి విద్యాశాఖ ఇన్‌స్పెక్టరు శ్రీ యస్. కళ్యాణరామన్ అధ్యక్షత వహించారు. ఈ పాఠశాలకు శ్రీ కె. మునుస్వామిగారు హెడ్మాస్టరుగా నియమించబడ్డారు. —సూ.సూ. వి.

* * *

సూళ్లూరుపేట కృష్ణ జయంత్యుత్సవాలు

ఈ సంవత్సరం, సూళ్లూరుపేటలోని శ్రీ కృష్ణమందిరము ధర్మకర్తలు శ్రీకృష్ణ జయంత్యుత్సవాలను వరుసగా నాల్గురోజులు జయప్రదంగా జరిపారు. ఈ సందర్భంలో యిరువురు భాగవతారిణులచేత హరికథా కాలక్షేపములు జరిపించారు. మొదటి రెండురోజులు నెల్లూరు వాస్తవ్యురాలు శ్రీమతి దుర్గాదేవి, ఆఖరి రెండురోజులు ఒంగోలు వాస్తవ్యురాలు శ్రీమతి బి. భ్రమరాంబగారు కాలక్షేపం జరిపారు. శ్రీమతి భ్రమరాంబగారి అభినయ శక్తి, హాస్యము ప్రజల మన్ననల బడసినవి.

—సూ. సూ. వి.

* * *

లేగుంటపాడు దౌర్జన్యం

11 తేది రాత్రి కోవూరుసినిమాకు పోయి వస్తూండిన వ్యక్తి బుజ్జయ్య, బండి దానం అను యిద్దరు హరిజనులను, ఇనమడుగు లేగుంటపాడునుండి పొంచివుండి బలంగా కర్రలతో కొట్టగా, బుజ్జయ్యను కత్తితో కణతలో చెయ్యివిరగగొట్టారని, తలచిదురగొట్టారని; దానముకు తలపగులగొట్టారని తెలుస్తున్నది. వీరిరువురు నెల్లూరు పెద్దాస్పత్రిలో చేర్చబడ్డారు. ఇందులో బుజ్జయ్య ప్రమాదస్థితిలో వున్నట్లు తెలుస్తున్నది. కోవూరు పోలీసు చురుకుగా దర్యాప్తు జరుపుతున్నది.

దౌర్జన్యానికి గురియైన యీ యిరువురు హరిజనులు మాజీ కమ్యూనిస్టులని, ప్రస్తుతం కాంగ్రెసువాదులని, కక్షతో కమ్యూనిస్టు సానుభూతిపరులు వీరిపై యీ విధంగా దౌర్జన్యం జరిపివుండవచ్చునని అనుమానించబడుతున్నది. ఈ దౌర్జన్యం గ్రామంలో భీతావహం కల్గించింది. —సి. వి.

* * *

క్రొత్త పంచాయితీల అధ్యక్షులు

సూళ్లూరుపేట తాలూకాలో కొన్ని కొన్ని గ్రామాలను గ్రూపులుగాచేసి కొన్ని క్రొత్త పంచాయితీలను ఏర్పాటు చేసి, పంచాయితీ అధికారులు ఎన్నికలు జరిపించారు. గత 30, 31 తేదులలో పోలిరెడ్డిపాళెము పంచాయితీకి శ్రీ కొండా సుబ్బారెడ్డి, కుదిరికి శ్రీ నట్టేటి పోలయ్య, కొండూరుకు శ్రీ యం. సి. వెంకటరత్నం గారలు అధ్యక్షులుగా ఎన్నుకోబడినట్లు తెలుస్తున్నది.

బాలికోన్నత పాఠశాల నూత్న భవనములు

(5-వ పేజీ తరువాయి)

చరిత్రను సమీక్షించారు.

భవన ప్రారంభకులు శ్రీ సత్యసాయిబాబా గారు, తనకెన్ని పనులున్నా పాఠశాల కార్యకర్తల శ్రద్ధను గమనించి తానిచ్చటికివచ్చానన్నారు. పుటపర్తి బాబా తలవంచేది ఒక్క భక్తుల అభిమానానికేనని, భక్తులను బ్రోచేందుకు పిడుగుపడ్డా వెనుదీయనని సగర్వంగా చెప్పుకున్నారు. విద్యార్థులు మంచిఅలవాట్లను, క్రమశిక్షణను అలవరచుకోవాలన్నారు. దైవభక్తి విద్యార్థుల నిత్యజీవితంలో ప్రధానాంశం కావాలన్నారు. స్త్రీ ముఖ్యధర్మం గృహిణిగా వుండటమని, ఆమెకు కుటుంబంలో పవిత్ర స్థానమున్నదని, ప్రతి బాలిక తన జీవితాన్ని సీత సావిత్రి లాగ రూపొందించుకొనుటకు ప్రయత్నించాలని వుద్బోధించారు. స్త్రీ విద్య, పురాణాలలో స్త్రీలకై ఆదేశింపబడిన ధర్మాలను ప్రతి స్త్రీలోను ప్రబోధించేదిగా వుండాలని సత్యసాయిబాబాగారు వుద్ఘాటించారు. నేటి విద్యావిధానంలో భౌతిక విషయాలకే ఎక్కువ ప్రాధాన్యత వున్నదని, ఏనాటికైనా మానవునికి నిజంగా వుపకరించేది ఆధ్యాత్మిక విద్యేనని, ప్రస్తుతపు చదువులు పొట్టకూటికి పనికివచ్చేవని చెలిబుచ్చారు. ఈ దుస్థితిని తొలగించి, విద్యావిధానాన్ని సంస్కరించేందుకు తాను కంకణం కట్టుకున్నానని, యీ కార్యాన్ని సాధించేందుకు నాయకులకందరికీ తానే నాయకుడై పాటుబడుతానని శ్రీ సత్యసాయిబాబా గారు బల్లగుద్ది వుద్ఘాటించారు. కాని యిందుకు దానికి కాలం కలసిరాలేదని, కొంతకాలం నిరీక్షించవలసివుంటుందనికూడా వారన్నారు. బాలికల విశ్రాంతికి తాము ఒక గదికూడా నిర్మించియివ్వగలమని సభలో శ్రీ సత్యసాయి బాబా గారు ప్రకటించారు.

సభలో కొంత సోదరకవులు పుటపర్తి బాబాను ప్రశంసిస్తూ నవరత్నాలను చదివారు. ఈ కవిసోదరులలో అగ్రజులు ఆశుకవిత్వంకూడా చెప్పారు.

అనంతరం జిల్లాబోర్డు తరఫున పి. ఏ. శ్రీ వెంకయ్యగారు పాఠశాల భవనాలను స్వీకరించారు. రక్తదాత, వెంకటగిరిలోని ప్రతి సత్కార్యానికి తన సహాయ సహకారాలందించే శ్రీ యస్. వి. నరసింహారావుగారు వందన సమర్పణం చేశారు.

భవన ప్రారంభోత్సవ విజయాన్ని కాంక్షిస్తూ, శ్రీ స్వామి శివానంద, వైస్‌ప్రెసిడెంటు డాక్టరు రాధాకృష్ణన్, ఆంధ్ర ఉత్తరప్రదేశ్ గవర్నర్లు, కేంద్రమంత్రి డాక్టరు గోపాలరెడ్డి, రాష్ట్రమంత్రులు సందేశాలు పంపారు.

పాఠశాల అభివృద్ధిలో నూతనభవనాల నిర్మాణంలో శ్రీ కె. యల్. నారాయణ రావుగారి అవిరామకృషి; [illegible] సభ్యుల సహకారం; వుదారులైన దాతల సహాయం ప్రశంసనీయం. —మా. వి.

గ్రామోద్యోగులు

(5-వ పేజీ తరువాయి)

కావలి తాలూకాలో కొందరు గ్రామోద్యోగుల జీతములు, ల్యాండు రివిన్యూలోను బాకీలున్నవనే కారణంతో, విచారణలేకుండా నిల్పబడుతున్నవని, అవిధంగా నిల్పకుండా వుత్తర్వులివ్వవలసిందిగా మరొక తీర్మానంలో కలెక్టరుగారు కోరబడ్డారు.

ముత్తుకూరు సబ్‌తాలూకా గ్రామోద్యోగుల సంఘమును అనుబంధ మొనర్చుకోవలసిందిగా రాష్ట్రసంఘాన్ని కోరారు. అక్టోబరు 15 తేదిలోగా సభ్యత్వాన్ని చేర్పించుటకు దక్షిణ తాలూకాలకు శ్రీ వి.దశరథరామయ్య గారు, వుత్తర తాలూకాలకు శ్రీ గాదిరాజ సింహాద్రిరావు గారు నియమింపబడ్డారు. రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని నెల్లూరులో జేయవలసిందిగా విజ్ఞప్తిచేస్తూ, ఆలోగా జిల్లా మహాసభ జరుపుటకు నిర్ణయిస్తూకూడా తీర్మానించారు.

—మా. వి.

పెదఅలవలపాడుఫిర్కా గ్రామోద్యోగుల సభ

పెద అలవలపాడుఫిర్కా గ్రామోద్యోగుల సంఘ కార్యవర్గసభ శ్రీ మతుకుమల్లి నరసయ్య గారి అధ్యక్షతన 4 తేది జరిగింది. ప్రథమంలో కాంగ్రెసు ప్రభుత్వం గ్రామోద్యోగులకు క్రొత్తగా కల్పించిన సౌకర్యాలకు కృతజ్ఞత తెల్పబడింది. రాష్ట్రమంతటా సెటిల్మెంటు పూర్తిఅయ్యేవరకు గ్రామోద్యోగుల సర్దుబాటు స్కీమును నిలుపుదల చేయవలసిందని; తర్వాతైనా గ్రామ దఫ్తర్లు ఆ గ్రామోద్యోగుల జీతాలకంటే తక్కువున్న గ్రామాలనుమాత్రం గ్రూప్ చేయవలసిందిగాను; అదికూడా నాగార్జునసాగర్ ప్రాజెక్టు వచ్చిన తర్వాత దఫ్తర్లు పెరుగుతవి కాబట్టి అంతవరకు ఈ స్కీమును అపుదలచేయవలసిందిగాను; ఎస్టేట్లుగావుండి గవర్నమెంటు క్రిందకు రాబడిన గ్రామాలలోని కరణం మునసబులను యథాప్రకారం వుంచవలసిందిగాను, [illegible] నాశనం కాగలదని; మైనరు పంచాయితీలలో సివిల్ దావాలను విచారించే అధికారం మునసబుకిస్తూ చట్టం సవరించవలసిందిగాను మున్నగు అనేక తీర్మానాలు గావించబడినవి. —సి. వి.

ఆంధ్రభావతరంగాలు

(మొదటి పేజీ తరువాయి)

జనమైనదని, వారు రైతాంగ దృక్పథాన్ని ప్రతిబింబింపజేశారని స్పష్టమవుతున్నది. వారు చేసిన పుకారే నేడు ఈ వాదం బలపడుటకు కారణమైంది. వ్యక్తిగతంగా అభిప్రాయభేదాలున్నా – రైతు సమస్యల విషయంలో. వేర్వేరుగానైనా రంగా–సంజీవరెడ్డి వర్గాలు సన్నిహితమైనవని మనం భావించవచ్చు. ఈ రెండు వర్గాలు తమ విభేదాలను విస్మరించి, ఐక్యమైనవాడు, ఆంధ్ర రైతాంగానికి ఎక్కువ రక్షణ చేకూరగలదు.

రైతువాదానికి అధికార వర్గాలనుండి కూడా ఎనలేని బలాన్ని చేకూర్చుతున్నందుకు వ్యవసాయమంత్రి శ్రీ తిమ్మారెడ్డి గారిని మరొకసారి అభినందిస్తున్నాము.

జమీన్‌రైతు చందా

1 సంవత్సరమునకు	రూ. 10-0-0
6 నెలలకు	5-0-0
విడి ప్రతి	0-3-0

కాకర్ల కామాక్షయ్యగారి [illegible]

మా "భువనేశ్వరి" గుళికలు (రిజిష్టర్డు) పక్షవాతం, దుర్వాతం, వణుకు, తిమ్మిర్లను త్వరలో గ్యారంటీగా కుదుర్చును. మా ఫోటో ట్రేడ్‌మార్కుగల ఔషధముమాత్రమే వాడుము. వ్యాధి వివరములు తెలుపుడు – యింతకు మించినది ప్రపంచములో లేదు.

ఒక వారమునకు ఔషధము రూ. 7/- లు. ప్యాకింగ్‌పోస్టేజి వేరు..

'ఆయుర్వేదకేసరి' - 'వైద్యవిశారద' 'కవిరాజ్' కాకర్ల వెంకటప్పయ్య

పక్షవాత స్పెషలిస్టు (రిజిష్టర్డు) ఆయుర్వేద ప్రాక్టీషనరు - 222, కాకర్లవారివీధి- నెల్లూరు.

గ్రూపు సర్టిఫికేటు కోర్సు

(సివిల్ ఇంజనీరింగ్) – కోర్సుకాలము 18 నెలలు.

S.S.L.C. విద్యార్థులు, విద్యార్థినులు (ప్యాసైన లేక పరీక్షకు హాజరైనవారు) ఈ కోర్సునందు చేర్చుకొనబడుదురు. మద్రాసు - ఆంధ్రప్రభుత్వములచే జరుపబడు సివిల్ ఇంజనీరింగ్ పరీక్షలకు విద్యార్థులు తర్ఫీదు చేయబడుదురు. ఈ కోర్సు ప్యాసైన విద్యార్థులు ప్రభుత్వ శాఖలలోను - ప్రైవేటు ఇంజనీరింగు పనులలోను - బిల్డింగు సర్వేయరు - ఓవర్సీర్ - డ్రాఫ్ట్స్‌మెన్ల ఉద్యోగములకు అర్హులు.

ఉద్యోగస్థుల కనుకూలముగా తరగతులను ఏర్పాటు చేయబడును.

త్వరపడండి—తరగతులు 18-9-1958 తేదిన ప్రారంభింపబడినవి.

అప్లికేషన్ మరియు ప్రాస్పెక్టస్ : సెల. రూ. 0—25 నయాపైసలు

కరస్పాండెంటు:- శ్రీధర్స్ కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్

పొగతోట * నెల్లూరు

Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Power Press, 170, Thipparajuvari Street, Nellore.